


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 2 ఫిబ్రవరి 2025 16 పేజీలు


### జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్ర

# పోలీసులు ముందంజ

- రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ ఐపీఎస్
- ముగిసిన తెలంగాణ రాష్ట్ర పోలీసు క్రీడా పోటీలు
- క్రీడల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిజిపి
- ఆదునీకరించిన కరీంనగర్ పోలీసు కమీషనరేట్ పరేడ్ గ్రౌండ్‌ను ప్రారంభించిన డిజిపి



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పోలీసు పరంగా జాతీయస్థాయిలో జరిపిన ఒక సర్వే ప్రకారం జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్ర పోలీసులు ముందంజలో ఉన్నారని రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ ఐపీఎస్ అన్నారు. కరీం నగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంగా గత నాలుగు రోజులుగా జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీసు క్రీడా పోటీలు కరీంనగర్ పోలీసు కమిషనర్ పరేడ్ గ్రౌండ్ నందు శనివారం







నాడు ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ హాజరయ్యారు. ముగింపు కార్యక్రమానికి విచ్చేసిన డీజీపీకి కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ సాయుధ బాల గారు గౌరవ వందనం సమర్పించారు. ఇటీవలే ఆధునికరించిన పరేడ్ గ్రౌండ్ ను ప్రారంభించారు. అనంతరం క్రీడల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఇటీవల అంతేకాకుండా ఇటీవలే జరిగిన ఆలిండియా పోలీస్ డ్యూటీ మీట్ పోటీలందు (మిగతా 2లో)




## కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వృద్ధి మందగించినా భారత్ మెరుగైన పనితీరు సాధించిందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి చెందిన బడ్జెట్‌ను నిర్మలమ్మ శనివారం పార్లమెంట్ ముందు ఉంచారు. ఉదయం 11 గంటలకు సమావేశాలు ప్రారంభం కాగానే లోక్‌సభలో బడ్జెట్‌పై ప్రసంగం ప్రారంభించారు. పేదలు, యువత, రైతులు, మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యంతో ఈ బడ్జెట్‌ను రూపకల్పన చేసినట్లు చెప్పారు. గత పదేళ్లలో సాధించిన అభివృద్ధే తమ స్ఫూర్తి, మార్గదర్శి అని తెలిపారు. ఇక ఈ బడ్జెట్‌లో వేతన జీవులకు భారీ ఊరట కల్పించారు. రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు కల్పించారు. రూ.12 లక్షలకు మించిన ఆదాయం ఉన్నవారికి శ్లాబులవారీగా పన్నులను నిర్ణయించారు. రూ.20లక్షల నుంచి రూ.24 లక్షల వరకు 25 శాతం పన్నుగా నిర్ణయించారు. రూ.16 లక్షల నుంచి 20లక్షల్లోపు ఆదాయంపై 20 శాతం పన్నుగా నిర్ణయించారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

(వివరాలు 8 పేజిలో)

## దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్

- పేద, మధ్య తరగతి, యువత, రైతు సంక్షేమ బడ్జెట్
- రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మకం
- ఇది సంక్షేమ బడ్జెట్ - ప్రజల పెన్నిధి నరేంద్రమోదీ
- ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు
- బడ్జెట్ పై విపక్షాలు అనవసర విమర్శలు మానుకోవాలి
- కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించాలి
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

2లో



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

### ఎమ్మెల్సీ ఎన్నికలకు

## పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి..

- ఎన్నికల కోడ్‌ను పక్కాగా అమలు చేయాలి
- ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ
- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




త్వరలో జరగనున్న గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని , ఎన్నికలు ప్రశాంతంగా సాగేలా అన్ని చర్యలు తీసుకో వాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం సాయంత్రం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, జాయింట్ సీఈఓ లోకేష్ కుమార్, డిప్యూటీ సీఈవో సత్యవాణితో కలిసి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ (మిగతా 2లో)

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, మంత్రుల బృందాన్ని మర్యాదపూర్వకంగా కలిసిన మెదక్ - నిజామాబాద్- కరీంనగర్ - ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**





## మెడికల్ పీజీ విద్యార్థిని ఆత్మహత్య

- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి
- వేధింపులే కారణమని కుటుంబ సభ్యుల ఆరోపణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ జిల్లా నగునూరులో గల ప్రతిమ మెడికల్ కళాశాలలో పిజి రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఆర్తి సాహు (21)ఆత్మహత్య చేసుకొని మృతి చెందింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం పిజి రెండవ సంవత్సరం చదువుతున్న ఆర్తి సాహు గత నెల 30 తేదిన పురుగుల మందు త్రాగి ఆత్మహత్య యత్నం చేసుకుంది. అది గమనించిన తోటి విద్యార్థులు అదే కళాశాలలో చికిత్సకై తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ శనివారం రోజున మృతి చెందింది . కాలేజీలో వేధింపుల వలనే తన కూతురు ఆత్మహత్య చేసుకుందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్ర పోలీసులు ముందంజ

**(మొదటి పేజి తరువాయి)**

తెలంగాణ పోలీసులు మొదటి స్థానంలో నిలిచారన్నారు. రానున్న రోజుల్లో కూడా జాతీయస్థాయిలో జరిగే క్రీడల్లో తెలంగాణ పోలీసులు మొదటి స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. అందుకుగాను జాతీయస్థాయిలో క్రీడల్లో పోటీపడి, తెలంగాణ రాష్ట్ర పోలీసులు పదమస్థానం సాధించేలా కృషి చేయాలన్నారు. ఇకమీదట ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్ర పోలీసులకు క్రీడా పోటీలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంత ఎక్కువ సంఖ్యలో పోలీసు క్రీడాకారులు పోటీల్లో పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గాను క్రీడాకారుల అందరిని అభినందించారు. క్రీడాకారులను ఉద్దేశించి , క్రీడల్లో పాల్గొంటే వారి వారి బలాలు బలహీనతలు తెలుస్తాయని, రానున్న రోజుల్లో వాటిని అధిగమించి మరింత విజయం చేకూరేలా కృషి చేస్తారని తెలిపారు. ఈ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఇంత అద్భుతంగా మూడవ రాష్ట్రస్థాయి తెలంగాణ పోలీసుల క్రీడా పోటీలు నిర్వహించినందుకు గాను , ఐ.జి.పి. స్పోర్ట్స్ తెలంగాణ రమేష్, క్రీడా పోటీలు నిర్వహించందుకు అవసరమైన అన్నిరకాల వసతులను అతి తక్కువ సమయంలో ఏర్పాట్లు పూర్తి చేసినందుకు గాను కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి వారి సిబ్బందిని రాష్ట్ర డిజిపి ప్రత్యేకంగా అభినందించారు.ఐజిపి స్పోర్ట్స్ తెలంగాణ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఏడున్నర సంవత్సరాల విరామ అనంతరం డీజీపీ గారి చొరవతో ఈ క్రీడా పోటీలు నిర్వహించుకున్నామన్నారు. తెలంగాణ పోలీసు క్రీడా విభాగం కొరకు ఒక నూతన చిహ్నం మరియు పతాకాన్ని రూపొందించి ఆవిష్కరించారన్నారు. ఈ చిహ్నంలో చురుకుదనం, నిజాయితీ, సంఘీభావం, అని కలదు అన్నారు. పోలీసులు నిత్యం సమాజంతో అవినాభావ సంబంధం కలిగి ఉంటారని ప్రజలకు ఏ చిన్న సమస్య తలెత్తిన పోలీసులకే ఆశ్రయిస్తారని, విధి నిర్వహణలో తీరికలేకుండా పనిచేస్తూ సమాజ శ్రేయస్సుకు పాటుపడుతున్న పోలీసులకు, ఉత్తేజపరచి, ఉల్లాసభరితులను చేసి మరింత ఉత్సాహంగా పనిచేసేలా పోలీసులకు క్రీడా విభాగం ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం రాష్ట్ర స్థాయి పోలీసు క్రీడా పోటీలు మూడోసారి నిర్వహించుకున్నామన్నారు. ఈ పోటీల్లో 2380 మంది క్రీడాకారులు పాల్గొనగా, అందులో 296 మంది మహిళలు కాగా, 12 మంది ఐపీఎస్ అధికారులు సైతం పాల్గొన్నారు. గతంలో పోలీసులందరిలో ఒక శాతం మాత్రమే క్రీడల్లో పాల్గొనేవారు అని ఈసారికి డిజిపి గారి చొరవతో మూడు శాతానికి శాతానికి పెరిగిందన్నారు. ఈసారి నిర్వహించిన 28 క్రీడాంశాల పోటీల్లో మొత్తం 236 బంగారు పతకాలు, 236 వెండి పథకాలు, 396 కాంస్య పతకాలను వివిధ విభాగాలు, ఉపవిభాగాలలో క్రీడాకారులు గెలుచుకున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీసు విభాగంలో క్రీడల్లో ఆసక్తి ఉన్నవారం దరినీ సమీకరించి క్రీడా పోటీలు నిర్వహించినందుకు రాష్ట్ర డీజీపీ కి కృతజ్ఞతలు తెలిపారు. జాతీయస్థాయి పోటీల్లో రాణించేలా పోటీలకు ముందస్తు మూడు నెలల పాటు క్రీడాకారులకు శిక్షణ చర్యలు చేపట్టనున్నామని డిజిపి తెలిపారన్నారు. రాత్రులు సైతం క్రీడలు నిర్వహించుకునేలా ఫ్లడ్ లైట్లు ఏర్పాటు, ఒకే గ్రౌండ్ నందు పలు క్రీడా పోటీలు నిర్వహించుకునేలా గ్రౌండ్ ను తీర్చిదిద్దినందుక సీపీ ని అభినదించారు. 28 క్రీడాంశాలకు సంబంధించి 12 మైదానాలు, వేదికలను అతి తక్కువ సమయంలో ఏర్పాటు చేసినందుకు గాను కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతిని, వారి సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఎంపైర్లు, రిఫరీల చాలా అద్భుతంగా క్రీడా పోటీలు నిర్వహించారు అన్నారు. రానున్న రోజుల్లో జాతీయస్థాయిలో క్రీడా పోటీల్లో పాల్గొని కంటే మెరుగైన పథకాలు సాధించి తెలంగాణ రాష్ట్ర పోలీసు గౌరవాన్ని పెంచాలని క్రీడాకారులను కోరారు.ఈ సందర్భంగా ఐజిపి మల్టీజోన్ వన్ చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర ఏర్పాటు అనంతరం గతంలో జరిగిన రెండు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకంటే ఈసారి నిర్వహించిన మూడవ రాష్ట్రస్థాయి పోలీసు క్రీడా పోటీలు మరింత ఆసక్తికరంగా ఉన్నాయన్నారు. రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడా పోటీలు ప్రతి సంవత్సరం నిర్వహించుకునేలా తీసుకోవాలని డీజీపీని కోరారు. విశేష కృషి చేసి ఈ పోటీలను విజయవంతం చేసినందుకు గాను కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతిని ప్రత్యేకంగా అభినందించారు.కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి మాట్లాడుతూ అధికారుల మద్దతు మరియు కిందిస్థాయి అధికారుల కృషి ఫలితంగానే ఈ క్రీడా పోటీలు నిర్వహించుటకు సాధ్యమైందన్నారు. అధికారులంతా ప్రత్యేకంగా అభినందించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, అధికారులు తెలిపిన అభినందనలన్నీ కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ అధికారులు మరియు సిబ్బందికి అంకితమన్నారు. ఈ కార్యక్రమంలో ఐ జి పి రమేష్ రెడ్డి ఐపీఎస్, ఐజిపి మల్టీ జోన్ వన్ చంద్రశేఖర్ రెడ్డి ఐపీఎస్ , కోఆర్డినేషన్ డీఐజీ గజరావు భూపాల్ ఐపీఎస్ , కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి ఐపీఎస్ , కరీంనగర్ రూరల్ ఏసిపి ఏఎస్పి శుభం ప్రకాష్ ఐపీఎస్ , ప్రొబెషనరీ ఐపీఎస్ వసుంధర, కరీంనగర్ అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ ఇతర అధికారులు మరియు సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

## రామగిరి మండలం లో ఎన్నికల కోడ్ అమలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం లో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ప్రారంభం అయింది. ఎమ్మెల్సీ ఎన్నికలు ఈ నెల ఉండగా ఆయా గ్రామాల్లో ఫ్లెక్సీలను తొలగించారు. అదే విధముగా శిలాఫలకాలకు పేపర్లు అంటించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉందని ఎంపిడివో బద్రి శైలజ రాణి, తహసీల్దార్ బోర్కర్ రాంచంద్రం, ఎస్ఐ పెట్టం చంద్రకుమార్, ఎంపీవో దేవరకొండ ఉమేష్ లు తెలిపారు.


## దస్తావేజులు పోయినవి

ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా బండి పద్మశ్రీ W/O శ్రీనివాస్ నివాసం తీగల గుట్టపల్లి, కరీంనగర్ అను నేను 31-01-2025 రోజున తీగలగుటపల్లి నుండి కరీంనగర్ వెళ్తుండగా డాక్యుమెంట్ నెంబర్.12223/2012 గల నా భూమి యొక్క దస్తావేజులు ఎక్కడో పడిపోయినవి. కావున దస్తావేజులు దొరికినవారు అందజేయగలరు.

**ఫోన్. నెం.9398321941**



## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


## ఎమ్మెల్సీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి..

**(మొదటి పేజి తరువాయి)**

స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్ లక్ష్మి కిరణ్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యలపై రిపోర్ట్ అందించాలన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులుగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు .శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూటి ని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఈ సమా వేశంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, పవన్ కుమార్, కరీంనగర్ హుజురాబాద్ ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ బాబు అధికారులు పాల్గొన్నారు.

# దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కేంద్ర బడ్జెట్ అద్భుతంగా ఉంది. పేద, మధ్యతరగతి, రైతులు, చిరు వ్యాపారుల, యువ పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన బడ్జెట్ ఇది అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ శనివారం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ 2025 పై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేశాడు.ప్రకటనలో ఆయన మధ్యతరగతి ఉద్యోగుల, వ్యాపారులకు ఈ బడ్జెట్ ఓ వరం. ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం విప్లవాత్మక చర్య. గత 75 ఏళ్లలో మధ్య తరగతి ప్రజల కోసం ఇంత అనుకూలమైన బడ్జెట్ ఎన్నడూ రాలేదు. అట్లాగే ఇది సంస్కరణల బడ్జెట్. 2027 నాటికి అమెరికా, చైనా తరువాత భారత్ ను మూడో ఆర్థిక వ్యవస్థగా అవతరించే ఆ దిశగానే ఈ బడ్జెట్ ను రూపొందించడం గొప్ప విషయం. ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో ఇంత గొప్ప బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి ప్రత్యేక ధన్యవాదాలు. బీజేపీ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల పక్షపాతి అనడానికి నిదర్శనమిది అని తెలిపారు.తెలంగాణసహా దేశంలో లక్ష రూపాయల లోపు జీతభత్యాలు పొందే ఉద్యోగులంతా ఇకపై పన్ను కట్టాల్సిన అవసరం లేకపోవడం గొప్ప విషయం. తద్వారా ఒక్కో ఉద్యోగికి సగటున రూ.80 వేలు ఆదా అయ్యే అవకాశముంది. పేద, మధ్య తరగతి ప్రజలు కొనుగోలు చేసే టీవీ, మొబైల్స్, లెదర్ ఉత్పత్తుల ధరలను భారీగా తగ్గబోతున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాలపై ధరలు కూడా తగ్గబోతున్నాయి. తద్వారా కాలుష్యం తగ్గే అవకాశముంది అని తెలిపారు. కేన్సర్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులు వాడుతున్న ఔషధాలపై కస్టమ్స్ డ్యూటీని భారీగా తగ్గించడంవల్ల ఆయా రోగాలకు చికిత్స వ్యయం చాలా వరకు తగ్గే అవకాశముంది. ఆర్థిక వ్యవస్థను స్థిరంగా ఉంచడంతోపాటు వ్యవసాయం, ఉత్పత్తి, సేవా రంగాలను బ్యాలెన్స్ చేసే బడ్జెట్ ఇదని అన్నారు. ఈ బడ్జెట్ రైతులకు వరం. 7.7 కోట్ల మంది రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పేరిట రుణాలివ్వడమే లక్ష్యంగా పెట్టుకోవడం గొప్ప విషయం. తెలంగాణలోని దాదాపు 50 లక్షల మంది రైతులకు రూ.5 లక్షల వరకు బ్యాంకుల ద్వారా క్రెడిట్(రుణం) లభించే అవకాశముంది. ప్రైవేట్ వ్యాపారస్తుల, దళారుల వద్ద చేయిచాపే దుస్థితి లేకుండా చేసేందుకు కిసాన్ క్రెడిట్ కార్డులను ప్రవేశపెట్టారు. తక్షణమే తెలంగాణలోని రైతన్నలంతా ఈ కిసాన్ క్రెడిట్ కార్డుల మంజూరు కోసం దరఖాస్తు చేసుకుని లబ్ది పొందాలని సూచించారు.విద్యుత్ రంగంలో పెను మార్పులు తీసుకొచ్చి ప్రజలకు చౌక ధరకే కరెంట్ ను అందుబాటులోకి తెచ్చే విధంగా బడ్జెట్ ను రూపొందించడం గొప్ప విషయం. గ్రామాల్లో వలసలను నివారించేందుకు ప్రత్యేక ప్రణాళికలను బడ్జెట్ లో ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ గారు పట్టణాలను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు బడ్జెట్ లో కేటాయింపులు చేయడం సంతోషంగా ఉంది. పట్టణాభివృద్ధికి నరేంద్రమోదీ ప్రభుత్వం చేస్తున్న క్రుషిలో తెలంగాణ ప్రభుత్వం భాగస్వామ్యం కావాలని కోరారు.మొత్తంగా నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ (2025-26) దేశ గతిని మర్చబోతుంది. దేశమంటే మట్టి కాదోయ్... దేశమంటే మనుషులోయ్ అన్నట్లుగా... ఈ దేశంలోని 90 శాతం పేద, మధ్య తరగతి ప్రజల ప్రయోజనాలను, అభివృద్ధిని కాంక్షిస్తూ రూపొందించిన బడ్జెట్ చరిత్రలో నిలిపోతుందనడంలో ఎలాంటి సందేహమూ లేదని అన్నారు.

## గడ్డి మందు తాగి మహిళ మృతి

**సూర్య, వీణవంక:**

అప్పుల బాధ భరించలేక గడ్డి మందు తాగి మహిళ మృతి చెందిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం..... వీణవంక మండలం మల్లన్నపల్లి గ్రామానికి చెందిన ఉమాదేవి భర్త నామిని శ్రీనివాస్ అను ఆమె గత 3 సంవత్సరాల క్రితం కొత్త ఇల్లు కట్టగా 20 లక్షల రూపాయలు అప్పు, వ్యవసాయ పంటలు సరిగా పండక అప్పులు ఎలా తీరుతాయాని దిగులు చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో శుక్రవారం గడ్డి మందు తాగి వాంతులు చేసుకుంది. భర్త శ్రీనివాస్ గమనించి హాస్పిటల్ కి తరలించారు. శనివారం చికిత్స పొందుతూ వరంగల్ ఎన్ఎస్ఆర్ అపోలో హాస్పిటల్ లో మరణించింది. శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.


## విలేకరులు కావలెను

జిల్లా వ్యాప్తంగా ఈ క్రింది ఏరియా వారీగా విలేఖరులు కావలెను

**సిరిసిల్ల**

◆ ముస్తాబాద్ ◆ ఇల్లంతకుంట ◆ వేములవాడ టౌన్ ◆ వేములవాడ రూరల్

**కరీంనగర్**

◆ కరీంనగర్ రూరల్ ◆ తిమ్మాపూర్ ◆ రామడుగు ◆ శంకరపట్నం ◆ కరీంనగర్ టౌన్

అర్హతలు: 1. జర్నలిజంపై ఆసక్తి, 2. సమకాలిన పరిస్థితులపై అవగాహన, 3. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

సూర్య www.suryaa.com

ఆసక్తి గలవారు సంప్రదించగలరు
కరీంనగర్ యూనిట్ కార్యాలయం
రామకృష్ణ కాలనీ, తిమ్మాపూర్
సెల్: 94929 83400

# ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చూడాలి

- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ - కోనరావుపేట మండల కేంద్రంలో
- కేజీబీవీ, జూనియర్ కళాశాల,తహాశీల్దార్ ఎంపీడీఓ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ
- వైద్య సేవలపై గర్భిణులతో ఫోన్లో మాట్లాడిన కలెక్టర్

**సూర్య కోనరావుపేట**

జిల్లాలోని గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవమయ్యేలా అవగాహన కల్పించాలని వైద్యాధికారులను సిబ్బందిని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆసుపత్రి ఆవరణ, ఇన్ పేషెంట్ వార్డ్, ల్యాబ్, ఫార్మసీ పరిశీలించారు. ఓపి, రక్త పరీక్షలపై ఆరా తీశారు. అనంతరం ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలో వైద్య సేవలు పొందుతున్న గర్భిణులతో కలెక్టర్ నేరుగా ఫోన్లో మాట్లాడి,ఆస్పత్రిలో అందుతున్న సేవలు, మందులు వారి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ఫార్మసీ నీ పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.దాదాపు ముగ్గురు గర్భిణులకు ఫోన్ చేసి వివరాలు అడిగారు. అనంతరం వైద్యులు, ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడారు. మండలంలోని గర్భిణులకు ప్రభుత్వ దవాఖానలో అందిస్తున్న సేవలు, మందులపై అవగాహన కల్పించాలని, ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సేవలను వినియోగించుకునేలా చూడాలని ఆదేశించారు. గర్భిణులు, బాలింతలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని నిరంతరం వారి ఆరోగ్య వివరాలను సేకరించాలని వారికి కావాల్సిన మందులు అన్ని అందుబాటులో ఉంచాలని వైద్యులకు సూచించారు.





**- 10 జీపీఏ వచ్చేలా తీర్చిదిద్దాలి**

రానున్న పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు 10 జీపీఏ అన్ని సబ్జెక్టుల్లో వచ్చేలా తీర్చిదిద్దాలని ఆయా సబ్జెక్టు టీచర్లకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సూచించారు. కోనరావుపేటలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని(కేజీబీవీ) కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, స్టోర్ రూమ్ ఆహారం వంట గదిని పరిశీలించారు. కూరగాయలు, సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు మ్యాథ్స్ సైన్సు పాఠ్యాంశాలు బోధించారు. వారి అనుమానాలను నివృత్తి చేశారు. అలాగే విద్యార్థులకు వైద్య సిబ్బందితో పరీక్షలు చేయించాలని, కావాల్సిన మందులను అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. రానున్న పబ్లిక్ పరీక్షల దృష్ట్యా అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయులు విద్యార్థులు 10 జీపీఏ సాధించేలా ప్రణాళిక ప్రకారం చదివించాలని ప్రాక్టీస్ టెస్టులు రాయించాలని సూచించారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. అలాగే ఇంటర్ జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. తరగతి గదులు సైన్స్ ల్యాబ్ లు, టాయిలెట్స్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

**- కార్యాలయాలు తనిఖీ**

మండల కేంద్రంలోని ఎంపీడీవో, తహాశీల్దార్ కార్యాలయాల్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బంది హాజరుపై ఆరా తీశారు. తహాశీల్దార్ కార్యాలయంలో పలు రికార్డులను తనిఖీ చేశారు. మండల స్థాయి అధికారులు విధుల్లో భాగంగా క్షేత్రస్థాయిలోకి వెళితే కార్యాలయంలో ఉన్న సిబ్బందికి సమాచారం ఇచ్చి వెళ్లాలని సూచించారు. ఎలాంటి సమాచారం లేకుండా విధులకు హాజరు కావద్దని స్పష్టం చేశారు.ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ వేణు మాధవ్, కేజీబీవీ ఎస్ఓ ఇందిర, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కేదారేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.







## పిల్లల ప్రాణాంతకంగా కోనో కార్పస్ చెట్లు

- శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్న పిల్లలు
- వెంటనే తొలగించాలని స్థానికుల ఆగ్రహం

**సూర్య చందుర్తి**



పచ్చని చెట్లు ప్రగతికి సోపానాలు పచ్చని చెట్లతో గాలిలో ఆక్సిజన్ శాతం పెరిగి ఆహ్లాదకర వాతావరణం ఏర్పడుతుంది. కానీ అన్ని రకాల చెట్లు మనకు మేలు చేస్తాయని అనుకోవడం అవివేకం. పర్యావరణానికి హాని చేకూర్చే చెట్లూ ఉంటాయి. అటువంటి ప్రమాదకరమైన మొక్కల్లో కోనోకార్పస్ ఒకటి. మాంగ్రూవ్ మొక్కలుగా పిలిచే వీటిని అవగాహన లేక రోడ్ల పక్కన, డివైడర్ల మధ్యలో విరివిగా నాటుతున్నారు. పచ్చదనం, అందం కోసం వీటిని పెంచితే వీటివల్ల నష్టమే ఎక్కువని నిపుణులు చెపుతున్నారు. ఈ కోనో కార్పస్ మొక్కలు చందుర్తి మండలంలోని మర్రి గడ్డ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విరివిగా పెంచారు. ఈ ప్రభుత్వ పాఠశాలలోని స్థలాన్ని పల్లె ప్రకృతి వనానికి కేటాయించి అందులో ఈ కోనో కార్పస్ 50 నుండి 60 మొక్కలు పెంచారు,ఇవి ఇప్పుడు బడిలో చదివే పిల్లలకు ప్రాణంతకంగా ఉన్నాయి.మర్రిగడ్డ గ్రామనికి చెందిన స్థానికులు చెబుతున్న విషయం ఏమిటంటే ఈ పాఠశాలలో ఉన్న విద్యార్థులకు, ఉమ్మెత్త వంటి పుప్పొడి రేణువులు తాకడం వల్ల కొంత మందికి స్కిన్ అలర్జీ వస్తుంది. వాటి వాసన పీల్చినప్పుడు శ్వాసనాళాలు, ఊపిరితిత్తుల్లో కొన్ని రసాయినాలు విడుదలై శ్లేష్మం పెరిగి కఫం, దగ్గు, శ్వాసలో ఇబ్బంది తలెత్తే అవకాశం ఉంటుందని పిల్లల ప్రాణాలను ఈ చెట్లకు పణంగా పెట్టి, వారితో ఆటలాడుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు, పర్యావరణ సమతుల్యతకు విఘాతం కలిగిస్తున్నాయని, పక్షులు వాలని ప్రాణాంతక చెట్లను అవగాహన లేక విరివిగా ఈ పల్లె ప్రకృతి వనంలో నాటారని, కోనోకార్పస్ చెట్లను తొలగించాలని ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే, ఆహ్లాదం మాటున అనర్థాలే జరుగుతున్నాయని, స్థానికులు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూడా ఈ చెట్లను తొలగించాలనిచెబుతున్నారు.ఈ విషయం పైన ఇన్చార్జి ఎంపీడీవో ప్రదీప్ను వివరణ కోరగా పాఠశాలలో నాటిన కోన కార్పస్ చెట్లను తొలగించుట కోసం ఎప్పుడు మా దృష్టికి తీసుకురాలేదు అని స్థానికులు కానీ, పాఠశాలలో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులు ఈ విషయం మా దృష్టికి ఎప్పుడు తీసుకురాలేదు, స్థానికులు కానీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తమకు తెలియజేస్తే తగు జాగ్రత్తలు తీసుకుంటామని, పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు గోరుముద్ద

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం నర్సింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుచున్న పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల సందర్భంగా



శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం అల్పాహార కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జితేందర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## నీటి సరఫరా పరిశీలనకు స్పెషల్ డ్రైవ్

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

**సూర్య సిరిసిల్ల టౌన్**

రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని తాగునీటి సరఫరాలో లోపాలు తలెత్తకుండా కార్యాచరణ సిద్ధం చేయాలని,జిల్లాలోని అన్ని గ్రామాల్లో తాగునీటి సరఫరాను పరిశీలించేందుకు ఈ నెల 1వ తేదీ నుంచి 12 వ తేదీ వరకు అధికారులు ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశాలు జారీ చేశారు.రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఇటీవల జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీఓలు,మిషన్ భగీరథ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లాలోని ఆయా గ్రామాల్లో ఎన్ని కుటుంబాలు,ఎన్ని నల్లా కనెక్షన్లు ఉన్నాయి,నీటి సరఫరా పై ఆరా తీశారు.వేసవి కాలం దృష్ట్యా జిల్లాలోని అన్ని గ్రామాల్లో నీటి సరఫరాను క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించాలని మండలాల వారీగా పంచాయతీ రాజ్,మిషన్ భగీరథ అధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.అధికారుల బృందం సమస్యలను గుర్తించి, వాటిపై నివేదిక అందజేయాలని సూచించారు. రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తుగా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్ళేలా కార్యాచరణను సిద్ధం చేయనున్నారని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తెలిపారు.

## పొంచి ఉన్న ప్రమాదం...

- హెచ్చరిక బోర్డు కరువు - పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట నుండి లింగన్నపేట వెళ్లే దారిలో మానేరు వాగు పక్కన కల్వర్ట్ శిథిలమై సైడ్‌కు కుంగిపోయి పెద్ద గొయ్యి ఏర్పడింది. దాంతో అక్కడ ప్రమాదం పొంచి ఉంది. వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. గత వర్షాకాలం వరద నీటికి కల్వర్ట్ పై నుండి నీరు వెళ్లి సైడ్‌కు కూలిపోయింది.కామారెడ్డి-సిద్ది పేట-దుబ్బాక జిల్లాల ప్రధాన రహదారి కావడంతో నిత్యం ప్రజలు వందల సంఖ్యలో వాహనాల రాకపోకలు కొన సాగిస్తారు.ఆర్ అండ్ బి అధికారులు కల్వర్ట్ కు మరమ్మతులు చేయక పోవడంతో వాహన దారులు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకొని మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

## శివభక్త మార్కండేయ మహర్షి జయంతి

**సూర్య బోయినపల్లి**



మండలం కొత్తపేట గ్రామంలో మృత్యుంజయుడు చేనేత ఆది పురుషుడు శ్రీ శివభక్త మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు పద్మశాలి సమాజ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ సీతారామంజనేయ దేవాలయంలో అంగరంగ వైభవంగా మహిళలు మంగళ హారతులతో భక్తి శ్రద్ధలతో భగవంతుని నామ స్మరణతో భజనలు పూజలు చేశారు.అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ పద్మశాలి సమాజ సేవా సంఘం అధ్యక్షులు డి శ్రీహరి, మండల పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు చిందం వేణు, గ్రామ పద్మశాలి సంఘం ఉపధ్యక్షులు డి. కమలాకర్, కోశాధికారి డి. రవీందర్, కమిటీ సభ్యులు డి రాములు, డి విఠల్,సి.హెచ్ కృష్ణహరి,డి.వెంకటేశం,డి లక్ష్మి నారాయణ,డి కరుణాకర్,బి ఫణీంద్ర ముఖ్యఅతిథులు ఆలయ కమిటీ చైర్మన్ జి రమేశ్, పాలక మండలి సభ్యులు గ్రామంలోని అన్ని కుల సంఘ నాయకులు కొత్తపేట, మానువాడ, మల్లాపూర్ గ్రామాల పద్మశాలి కులబాంధవులు, యువకులు,మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## సంజీవనిలో ఉచిత వైద్య శిబిరం

**సూర్య ఎండపల్లి**

మండలంలోని పరిసర ప్రాంత ప్రజలు ,శనివారం ప్రముఖ సంజీవని హాస్పిటల్‌లో నిర్వహించిన ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది,వీరికి ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు శరత్ మాక్స్ విజన్ నేత్ర వైద్య ప్రత్యేక ఆసుపత్రి పర్యవేక్షణలో సంజీవని ఆసుపత్రి డాక్టర్ ప్రశాంత్, మేనేజింగ్ డైరెక్టర్ ఎండి హాఫీజ్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు బిపి, షుగర్, చాతి నొప్పి, గుండె సంబంధిత టెస్టులు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం, పరిసర ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

# పెన్షనర్లను నిరాశపర్చిన కేంద్ర బడ్జెట్

### - హరి ఆశోక్ కుమార్, జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్

**సూర్య జగిత్యాల**

కేంద్రప్రభుత్వం శనివారం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ పెన్షనర్లను నిరశపరిచిందని తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా సంఘ కార్యాలయంలో 2025-26 కేంద్ర బడ్జెట్ అంశంపై సమావేశం జరి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 ఏళ్ళుగా పెన్షన్ పై ఆదాయపు పన్ను మినహాయించాలని ప్రధాన మంత్రిమోదీకి,కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లకు పోస్టు కార్డుల ద్వారా వినతులు పంపామని,ఢిల్లీ వెళ్లి జంతర్ మంతర్ వద్ద ధర్నాలు చేసినప్పటికీ ఈ 2025-26 కేంద్ర బడ్జెట్‌లో పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు చేయక పోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. అంత్యోదయ స్ఫూర్తితో ప్రవేశ పెట్టమని ప్రకటించిన కేంద్రం 30 ఏండ్లకు పైగా ప్రభు త్వంకు, ప్రజలకు సేవలు అందించి పదవీవిరమణ పొందిన వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గౌరవ భృతిగా ఇచ్చే పెన్షన్‌పై ఆదాయపు పన్ను రద్దు చేస్తే ఎంతో ఊరట నిచ్చేదన్నారు.పెన్షనర్లకు ఆదాయపన్ను రద్దు చేసేంతవరకు తమ అసోసి యేషన్ రాష్ట్ర



అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో ఉద్యమిస్తూనే ఉంటామన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షుడు పి.హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు, సత్యనారాయణ,నాయకులు దిండిగాల విఠల్, కరుణ,మధుసూదన్ రావు,పబ్బా శివానందం, వి.ప్రభాకర్ రావు,కండ్లే గంగాధర్, ఉప్పుగళ్ల మురళీధర్,వేణుగోపాల్ రావు, రెవెన్యూ యాకూ బ్, జిల్లా,డివిజన్,వివిధ మండల శాఖల ప్రతిని ధులు పాల్గొన్నారు.

# ఎరువుల విక్రయ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

**సూర్య జగిత్యాల**

జగిత్యాల అర్బన్ మండల కేంద్రంలో వివిధ దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి రాంచం ద్రం శనివారం తనిఖీ చేశారు. అందులో భాగంగా విక్రయ కేంద్రాల యజమానులకు పలు సూచనలు చేశారు.ప్రతి ఒక్కరు స్టాక్ బోర్డ్ దుకాణాలలో ఏర్పాటు చేసి ఎరువుల క్రయ విక్రయాల వివరాలు నమోదు చేయాలి. లైసెన్స్ కాఫీలని (అనుమతి పాత్రలను)విక్రయ కేంద్రాలలో ప్రదర్శనగా గోడకు అమర్చాలి. విక్రయించే ఎరువులకు సంబందించిన "O "ఫామ్ లను తమ లైసెన్స్‌లో నమోదు చేసు



కోవాలి. ధరల పట్టిక ప్రతి రైతుకి కనిపించే విధంగా అమర్చాలి.ప్రతి రోజు ఎరువుల నిల్వ లను రోజు వారి అమ్మకాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలి. రైతులకు కొనుగోలు రశీదును ఫామ్ ఎం రూపకంగా ఇవ్వాలి. ఎరువుల అమ్మ కాలను ఈ పాస్, బయో మెట్రిక్ పద్ధతిన విక్రయాలు జరపాలి. స్టాక్ గణనలు స్టాక్ రిజిస్టర్‌లో, ఈ పాస్‌లో గోదాం లోని భౌతిక రూపంలో ఒక దానితో ఒకటి సరిపోవాలి. ప్రతి నెలలో 15 వ రోజు 30 వ రోజున క్రయ విక్రయాల వివరాలు జిల్లా కార్యాలయం లో సమర్పించాలి.ఎరువుల విక్రయ నిబంధనలు అతిక్రమించిన వారికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మండల వ్యసాయాధికారి బి. వినీల, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు

**సూర్య పెగడపల్లి**





మండల కేంద్రంలోని శివ మార్కం డేయ, బతికే పల్లి గ్రామంలో భక్త మార్కండే య స్వామి ఆలయంలో శనివారం మార్కండేయ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కండేయ స్వామికి పంచామృతాభిషేకం, నిత్యారాధన, సంకీర్తన, రథోత్సవం, పుణ్యా వచ నం, రక్షాబంధసూత్రన, నవ గ్రహ పూజ, హెూమం, పూర్ణాహుతి, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ, మహదాశీర్వచనము, పూజలు ఆలయ అర్చకులు నాగరాజు శ్రీనివాసా చార్య, మహేంద్రచార్యులు ఘనంగా నిర్వ హించారు. జయంతి పురస్కరించుకొ ని ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. జగిత్యాల మాజీ మున్సి పల్ చైర్మన్, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి రథో త్సవంలో పాల్గొన్నారు. ఊరేగింపులో మంగళ హారతులతో మహిళలు ఘనం గా స్వాగ తం పలుకగా, ట్రాక్టర్ పైన మగ్గం నేస్తూ ఊరేగింపు నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు గాజుల గంగ మల్లేశం, ఎలగొండ వెంకటర మణ, నల్ల మహేష్, సత్తయ్య, భోగ గంగాధర్ కాంగ్రెస్ నాయకులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల తనిఖీ

**సూర్య బీర్పూర్**



బీర్పుర్ మండలంలోని వివిధ ఎరువుల దుకాణాలపై మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా యూరియా స్టాక్ వివరాలు గొడౌన్స్ ని తనిఖీ చేయడం జరిగింది.వరైనా డీలర్లు ఎం ఆర్ పి కంటే ఎక్కువ ధరలకు ఎరువుల విక్రయించినట్టు తెలిస్తే లైసెన్సు రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది.

## సీఐ ని సన్మానించిన ఎంఐఎం నాయకులు

**సూర్య మెట్‌పల్లి**



కేంద్ర ప్రభుత్వం అందజేసే ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్‌కు మెట్‌పల్లి సీఐ నిరం జన్ రెడ్డిని ఎంపిక చేయడం తో శనివారం ఏఐఎంఐఎం పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ అఖిల్ ఆధ్వర్యం లో నాయకులు సీఐ నిరంజన్ రెడ్డిని పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో మొహమ్మద్ అక్రమ్, మొహమ్మద్ షకీల్, గఫ్ఫార్ చాంద్, హాఫిజ్, ఇర్ఫాన్, గణి, రహమాన్,జమాల్ భాయ్,చాంద్,షిబాజ్,అమిర్ పాల్గొన్నారు.

## రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపుని స్వాగతిస్తున్నాం

### - టిఆర్టిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేతి సాయికృష్ణ

**సూర్య జగిత్యాల**



కేంద్ర ప్రభుత్వం 2025-26 బడ్జెట్‌లో రూ. 12 లక్షల వరకు టాక్స్ మినహాయింపులు ప్రతిపాదించడాన్ని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టిఆర్టిఎఫ్) స్వాగ తిస్తున్నాం అని రాష్ట్ర ఉపాధ్యక్షులు బేతి సాయికృష్ణ తెలిపారు. అయితే, పాత రెజ్యూమ్ లో ఏలాంటి పెంపుదల లేకపోవడం సరికాదని పేర్కొన్నారు.పాత రెజ్యూమ్ లో ఏలాంటి మార్పులు లేకపోవడం వల్ల గృహ నిర్మాణ రంగం, హెల్త్ ఇన్సూరెన్స్, జిపిఎఫ్ లో పొదుపు, ఉన్నత విద్యా రుణాలను నిరుత్సాహపరిచేరకంగా ఉందని, పై రంగాలకు ప్రోత్సాహం ఉపసంహరణ, దేశ ఆర్థిక అభివృద్ధికి అవరోధమని పేర్కొన్నారు.రూ. 12 లక్షల ఆదాయం పైన వారికి రూ. 4 లక్షల నుండే తిరిగి పన్నును ప్రభుత్వం రాబడుతుందని, ఇది కనీసం రూ.5 లక్షలకు పెంచాలని, స్టాండర్డ్ డిడక్షన్ రూ.2 లక్షలకు పెంచాలని టిఆర్టిఎఫ్ గట్టిగా డిమాండ్ చేసిందని తెలిపారు.ఇది కేవలం పాత రేజ్యూమ్ నుండి కొత్త రెజ్యూమ్ కు మార్చే ఎత్తుగడలో భాగమే నేటి టాక్స్ విధానమన్నారు. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి, గృహ నిర్మాణ రంగం, ఆరోగ్య సంరక్షణ ఉద్యోగుల పొదుపుకు సంబంధించి దేశ ఆర్థిక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ ప్రతిపాదనల్లో ఈ సహేతుకమైన సవరణలు చేసి చట్టం చేయాలని కోరారు.

## జీతాలు లేక పస్తులు ఉంటున్నాం

- మున్సిపల్ కార్మికుల ఆవేదన - కార్యాలయం ముందు ధర్నా
- సానిటరీ ఇన్స్పెక్టర్, ఆర్ఐ హామీతో విరమణ

**సూర్య మెట్‌పల్లి**



ఎండనక, వాననక, చలికి తట్టుకొని పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కష్టపడుతున్నామని అయినప్పటికీ మమ్మల్ని పట్టించుకున్న నాథుడే కరువ య్యాడని జీతాలు లేక పస్తులు ఉంటున్నామని రెండు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని మున్సిపల్ పారిశుధ్య కార్మికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మున్సిపల్ ముందు శనివా రం ఉదయం కార్మికులు విధులు బహిష్కరించి ధర్నా నిర్వహించారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికులు మాట్లాడుతూ తమకు రెండు నెలలుగా జీతాలు రావడం లేదన్నారు. పీఆర్సీ బకాయిలు, 9 నెలల ఏరియర్స్ తక్ష ణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. వేతనాలు చెల్లించేంత వరకు ధర్నా కొనసాగిస్తామని స్పష్టం చేశారు.దీంతో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నా కర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అక్షయ్ ధర్నా చేస్తున్న కార్మికులతో మాట్లాడి విడ తల వారీగా జీతాలు, పీఆర్సీ బకాయిలు, ఏరియర్స్ చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో బర్ల లక్ష్మన్, లంక శ్రీకాంత్, మదురమ్మ, పోచయ్య, నరేష్, అనిల్, లక్ష్మి, తిరుపతమ్మ, నవీన్, సుమన్, రవి, ఇబ్రహీం, శ్రీనివాస్, భాను చందర్, ప్రశాంత్, అశోక్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భక్త మార్కండేయ జయంతి

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలోని పద్మశాలి కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. తుంగురు గ్రామంలోని పద్మశాలి సేవా సంఘంలో మండలంలోని పద్మశాలి కులస్తులంతా కలిసి మార్కండేయ స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ మార్కండేయ అష్టోత్తర పూజ స్తోత్రం 108 మంత్రాలను పటించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు ఆడెపు రవి, ప్రధాన కార్యదర్శి సత్తన్న, గ్రామ సంఘాల అధ్యక్షులు శ్రీని వాస్, రామచంద్రం, సత్తన్న, శ్రీ కృష్ణ ఫౌండేషన్ అధినేత ఓగుల అజయ్, డా జగన్, బట్టల రాజన్న, ఆడెపు లక్ష్మణ్ మండలంలోని అన్ని గ్రామాల పద్మశాలి కులస్తులు, కుల సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**సూర్య మెట్‌పల్లి**



మెట్‌పల్లి డివిజన్ పెయింటర్స్ అండ్ పిఓపి వర్కర్స్ యూనియన్ సభ్యుడు శ్రీరామ్ సాగర్ అనారో గ్యంతో మరణించగా సంఘం నాయకులు మృతుడి భార్యకు పదిహేను వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షుడు ఏశమేని గణేష్, ఉపాధ్యక్షుడు జనగాం రమేష్, బిజనపెల్లి మనోహర్, ప్రధాన కార్యదర్శి చౌదరి శివ, కోశాధికారి మాతంగి శ్రావణ్, సహాయ కార్యదర్శి కాత వినయ్, దప్పు శ్రీను, రైటర్ అంకమల్ల మహేష్, మొండెద్దుల అనిల్, మారంపల్లి రాజశేఖర్, ఎరుబోతుల రాజు, కాతా వినయ్, భజరంగ్ తాడస్, నక్క అజయ్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని టాకా వీధికి చెందిన గుండేటి దేవేందర్ (55) ఆర్థిక ఇబ్బందులతో శనివారం తెల్లవారుజామున బాత్ రూమ్ లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు గతంలో అంగడి లో బట్టల వ్యాపారం చేయగా దాంట్లో నష్టం రావడంతో ప్రస్తుతం టెంట్ హౌస్ లో పని చేస్తూ జీవిస్తున్నాడు. గతంలో చేసిన అప్పులు, ఆర్థిక ఇబ్బందులతోనే ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబసభ్యులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

# నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

నేరాల నియంత్రణే లక్ష్యంగా కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. శనివారం పెద్దపల్లి పట్టణంలోని ఫారెన్ స్ట్రీట్ లో కమ్యూనిటీ కాంటాక్ట్ లో భాగంగా ఇంటింటా తనిఖీలు నిర్వహించారు.సరైన ధ్రువపత్రాలు లేని 60 వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సిఐ ప్రవీణ్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ కోసమే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్



కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. మీ పరిసరాలలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారాన్ని అందించాలన్నారు. వాహనాలు ఉన్నవారు తప్పనిసరిగా అన్ని రకాల సరైన ధృవ పత్రాలను కలిగి ఉండాలని, వాహనాలకు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్లు అమర్చుకోవాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్‌లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించా లని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు లక్ష్మణరావు, మల్లేష్, లక్ష్మణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్జీ-2 ఏరియాలో 85 శాతం బొగ్గు ఉత్పత్తి

- ఓవర్ బర్డన్ తొలగింపు 140 శాతం
- ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్‌లో జనవరి మాసానికి సంబంధించి ఉత్పత్తి, ఉత్పాదకత ఓవర్ బర్డన్ వెలికితీత మరియు రవాణా వివరాలను ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జనవరి మాసానికి సంబంధించి లక్ష్యాలలో 10,82,700 టన్నులకు గాను 9,22,705 టన్నులు సాధించి 85 శాతం సాధించడం జరిగిందని తెలిపారు. ఆర్జీ 2 ఏరియా నుంచి 6,28,999 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందని తెలిపారు. అలాగే ఓవర్ బర్డన్ తొలగింపు లక్ష్యాలలో 44,10,000 క్యూబిక్ మీటర్లకు గాను 61,68,766 క్యూబిక్ మీటర్లతో 140 శాతంగా సాధించినట్లు తెలిపారు.రాబోయే రెండు నెలల కాలంలో ఏరియాకు కేటాయించిన లక్ష్యాలు సాధించడానికి అన్నీ ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఆర్జీ-2 ఏరియాను అన్ని రంగాల్లో ముందుంచడానికి, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించడానికి అధికారులు, ఉద్యోగులు మరియు యూనియన్ నాయకులు సహకరించాలని వారు కోరారు.

## ఘనంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



శనివారం ఈరోజు ఉదయం స్థానిక హనుమాన్ నగర్ లోని పద్మశాలి సేవా సంఘం భవనం వద్ద శ్రీ భక్త మార్కండేయ జయంతి సందర్భంగా 8 ఇంక్లైన్ కాలనీ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు దేవనపల్లి చక్ర పాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. సంఘం అధ్యక్ష కార్యదర్శులు తోపాటు అర్చకులు స్వామి శివదాసు చేత ప్రత్యేక పూజలతో ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ముక్య అతిధిగా జిల్లా ఉపాధ్యక్షులు గుండేటి రాజేష్ ప్రధాన కార్యదర్శి సాంబారి రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుర్మ శ్రీనివాస్, సంఘం అధ్యక్షులు గుండేటి ప్రభాకర్, వ్యవస్థాపక అధ్యక్షులు బండారి రాయ మల్లు, గుడెల్లి లింగయ్య, నెల్లి కనకయ్య, దుబ్బ కుమారస్వామి కమిటీ సభ్యులు మెరుగు రాజేశం, దామర్శెట్టి మహేష్, మంతు బిక్షపతి, చిందం రాజేందర్, శ్రీనివాస్, తాటిపాముల రాజ్యలక్ష్మి, దువ్వ శ్రీనివాస్ తో పాటు అధిక సంఖ్యలో కుల బాంధవులు పాల్గొని శ్రీ భక్త మార్కండేయ జయంతిని ఘనంగా జరుపుకోవడం జరిగింది.

## మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన పురుషోత్తం ప్రభాకర్, బండి మధునయ్య ఇటీవల మృతి చెందారు. కాగా శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి 50 కేజీల బియ్యం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బేతి రాజు యాదవ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో అనవేన రవి, రమేష్, సంపత్, చంద్రయ్య,మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**సూర్య ఓదెల**



పోత్కపల్లి గ్రామ శివారు మానేరు ప్రాంతంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు పోత్కపల్లి పోలీసులు రైడ్ చేసి ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 9500 రూపాయల నగదు, ఆరు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. గ్రామానికి చెందిన పిట్టల ప్రశాంత్, పిట్టల తిరుపతి, దాసరి రాజు, నోముల రవీందర్ రెడ్డి, ఎండి యూసఫ్, రెడ్డి కుమారస్వామి, పిట్టల శంకర్ ల పై కేసు నమోదు చేసి నట్లు ఎస్సై రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ గ్రామాల్లో పేకాట, కోడిపందాలు, ఆన్లైన్ బెట్టింగులు, జూదం, బహిరంగ మద్యపాన సేవనంతో పాటు ఇతర చట్ట వ్యతిరేక కార్యక్రమాలు ఎవరైనా నిర్వహించినట్లు తెలిస్తే చట్ట పకారం చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. నేరానికి పాల్పడిన వారు ఎంతటి వారైనా శిక్షించడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఏదైనా సమాచారం ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని అట్టి వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఆయన అన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా సతీష్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి మండల అధ్యక్షునిగా దాసరి సతీష్ నియామకమయ్యారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మంథని చందు మాదిగ శనివారం సతీష్ కు నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఎం ఎస్ పి జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రాంచందర్, పెద్దపల్లి మండల ఇంచార్జి అంబాల నరేష్ పాల్గొని సతీష్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కాగా తన నియామకానికి సహకరించిన ప్రతీ ఒక్కరికీ సతీష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 7న హైదారాబాద్‌లో ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని లక్ష డప్పులు, వేల గొంతుల పాటలతో మంద కృష్ణ మాదిగ ఆద్వర్యంలో నిర్వహించ తలపెట్టిన కార్యక్రమానికి పెద్ద ఎత్తున మాదిగలు తరలివచ్చి విజయవంతం చేయాలని సతీష్ కోరారు.

### ఈనెల 4న గౌతమి షార్ట్ ఫిలిం

## ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ప్రారంభం

**సూర్య మంథని**




గౌతమి షార్ట్ ఫిలిం ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌ను ఈ నెల 4 న ప్రారంభించనున్నట్లు మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి తెలిపారు.శనివారం మంథని లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంథని విద్యార్థి యువత ప్రారంభించి 41 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గౌతమి షార్ట్ ఫిలిం ఆర్టిస్ట్స్ అసోసియేషన్‌ను ఏర్పాటు చేయనున్నామని, ఉత్సాహవంతులైన రైటర్లు, కళాకారులు, కెమెరామెన్లు, ఆర్టిస్టులు, సింగర్లు సంప్రదించాలన్నారు. ఈనెల 11న ఘంటసాల వర్ధంతి సందర్భంగా కళాకారులకు సత్కార కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఫిలిం డైరెక్టర్ ప్రొడ్యూసర్ సాదుల శ్రీనివాస్, షార్ట్ ఫిలిం డైరెక్టర్ నారమల్ల కృష్ణ, ఆర్టిస్టు తాటి శ్రీనివాస్ గౌడ్ (మధురం వాటర్), యాక్టర్ కోటపాటి సమ్మయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం లోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలకు చెందిన విద్యార్థిని సంప్రీత్ ఎంపికయ్యారు. ఈనెల 4వ తేదీ నుంచి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్లో నిర్వహించే జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలలో పాల్గొననున్నారు. శనివారం జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని డీఈవో మాధవి ప్రత్యేకంగా అభినందించారు. పెద్దపల్లి జిల్లా నుంచి జాతీయస్థాయిలో పాల్గొనడానికి వెళ్తున్న క్రీడాకారుడు మంచి విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఎంఈఓ రాజయ్య, పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ సుల్తానాబాద్ మండలానికి, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు కోడం అజయ్ విద్యార్థి ఏం సంప్రీత్, కోచ్ సత్యనారాయణను అభినందించారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామానికి చెందిన మద్దూరి గట్టయ్య ఇటీవల మృతి చెందారు. గట్టయ్య కుమారుడు మద్దూరి ఓదెలు తో పాటు వారి కుటుంబ సభ్యులను శనివారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, ట్రినిటీ విద్యా సంస్థల అధినేత దాసరి మనోహర్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గట్టయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట అఖిల భారత యాదవ సంఘం మండల అధ్యక్షుడు బుద్దుల తిరుపతి యాదవ్, నాయకులు కొయ్యడ మల్లయ్య యాదవ్, జంగిలి తిరుపతి యాదవ్‌లతో పాటు తదితరులు ఉన్నారు.

## పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయాలనే డిమాండ్ తో సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో లక్ష డప్పులు వేల గొంతులతో మాదిగల మహోత్తర సాంస్కృతిక ప్రదర్శన పోస్టర్‌ను శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని వైట్ హౌస్ లో ఆవిష్కరించారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయకుండా మాదిగ, ఇతర ఎస్సీ కులాలకు తీరని ద్రోహం, మోసం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వంతో తాడో పేడో తేల్చుకోవడానికి ఈనెల 7న హైదరాబాద్‌లో లక్ష డప్పుల లాంగ్ మార్చ్ జరగబోతున్నదని, ఈ కార్యక్రమంలో టి పీసీసీ నాయకులు పెర్క శ్యామ్, ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి నాయకులు మామిడిపల్లి బాపయ్య, అంబాల రాజేందర్, ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ రామచంద్రం, జిల్లా అధ్యక్షులు మంథని చందు,పెద్దపల్లి మండల ఇంచార్జి అంబాల నరేష్, రేణిగుంట్ల సాగర్, పెర్క సంతోష్, గుండా థామస్, కాదాసి చంద్రమౌళి, కుక్క రవి, బాసంపల్లి శ్రీనివాస్, ఉపేందర్, దాసరి సతీష్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్‌పూర్ మండలంలోని రొంపికుంట గ్రామంలో శనివారం భక్త మార్కండేయ మహర్షి జయంతి సందర్భంగా పద్మశాలి సేవా భవనంలో మార్కండేయ మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి స్వీట్లు పంపి ణీ చేశారు. గ్రామ శాఖ అధ్యక్షుడు కూచన మల్లన్న మహర్షి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు కుందారపు బాపు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రధాన కార్యదర్శి కుందారపు శంకర్, మల్లయ్య, కొండి మల్లయ్య, అనిల్, రాంబా బు, వేముల శ్రీనివాస్, ఊరగొండ కనుకయ్య, పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు మేలు చేసే బడ్జెట్

**- బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి**



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ శనివారం రోజున ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా ఉందని, వికసి త్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. రూ.12లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు గొప్ప శుభవార్త లాంటిదని, ముఖ్యంగా వేతన జీవులకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఉపశమనం కలిగించే శుభవార్త చెప్పారన్నారు. కొత్తపన్నువిధానంలో వర్తింపచేయనున్నట్లు తెలిపారు. అలాగే క్యాన్సర్ వంటి ఇతర తీవ్రమైన వ్యాధులకు సంబంధించిన 36 రకాల మందులను ప్రాథమిక కష్టం డ్యూటీనుంచిమినహాయించడంతోపాటు ఆరు లైఫ్ సేవింగ్ మెడిసిన్స్ పై కష్టం డ్యూటీ ని ఐదు శాతానికి తగ్గించడం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయడం అందుకు అవసరమైన మందులు చౌకగా ఉంటాయని మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటన చేయడం సంతోషకరమైన విషయమన్నారు. మొత్తం మీద మందుల జాబితాలో 36 రకాల ప్రాణాలు రక్షించే మందులు ఉండడం హెల్త్ సెక్టార్ ప్రజలకు ఊరటనిచ్చే విషయమన్నారు. బడ్జెట్లో రైతుల శ్రేయస్సు అభివృద్ధి కోసం ప్రయోజనం కలిగే కేటాయింపులు జరిగా యన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి మూడు లక్షల నుండి 5 లక్షల వరకు పెంపు, పప్పు ధాన్యాల ఉత్పత్తికి సమృద్ధి పథకం, పండ్లు కూరగాయల ఉత్పత్తికి కొత్త పథకం ప్రారంభం చేయడం , పీఎం దన్ ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించడం లాంటివి రైతాంగానికి ఎంతో తోడ్పాటు లభించేలా ఉన్నాయన్నారు. మొత్తం మీద బడ్జెట్ కేటాయింపులు అన్ని వర్గాలను సంతృప్తిపరిచే విధంగా ఉన్నాయని, అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ , ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలియజేసుకున్నట్టు చెప్పారు.

## కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మరోసారి గుండు సున్నా..

**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి గుండు సున్ననే దక్కిందని, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ను తన రాజకీయ అవసరాలకే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు విమర్శించారు. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదని పేర్కొన్నారు.కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికలు ఉన్న బీహార్ రాష్ట్రానికి బడ్జెట్లో అత్యధిక ప్రాధాన్య మిచ్చిందని పేర్కొన్నారు. ఇలాంటి వైఖరితో వికసిత్ భారత్ సాధ్యమవుతుందా..? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన అంశాలకు కూడా బడ్జెట్లో మొండి చేయి చూపారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం విన్నవించిన ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకోకపోవడం కేంద్ర ప్రభుత్వా ధమన నీతి బయటపడుతుందన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించలేకపోయారని ఆరోపించారు. రాష్ట్రానికి ఇండియన్ ఐఐఎం, ట్రిపుల్ ఐటీ, నవోదయ, సైనిక్ స్కూల్స్ ఇవ్వాలని ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నా బడ్జెట్లో వాటి ప్రస్తావనే లేదన్నారు. కరీంనగర్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్ కరీంనగర్ నియోజకవర్గానికి సంబంధించి ఏ ఒక్క ప్రాజెక్టు సాధించలేకపోయారని విమర్శించారు.. ప్రసాద్ స్కీమ్లో వేములవాడ పుణ్యక్షేత్రానికి చోటు దక్కకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన అనేక హామీలప కూడా ఏ ఒక్క దానికి చోటు దక్కకపోవడం దారుణమన్నారు. ఇది కేంద్ర మంత్రి సమర్థత అని ఆరోపించారు. పదేళ్లుగా మోడీ పేద, మధ్యతరగతి ప్రజలను నిర్లక్ష్యం చేశారని రాజేందర్ రావు విమర్శించారు. ప్రజలంతా కేంద్ర ప్రభుత్వ వైఖరి నిరసిస్తున్నారని పేర్కొన్నారు.

# బడ్జెట్ కేటాయింపులపై పదనిసలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వృద్ధి మందగించినా భారత్ మెరుగైన పనితీరు సాధించిందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి చెందిన బడ్జెట్ను నిర్మలమ్మ శనివారం పార్లమెంట్ ముందు ఉంచారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.



## ప్రజలను నిరాశపరిచిన బడ్జెట్

**- సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి**



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ ప్రజానీకాన్ని నిరాశపరచిందని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ఒక ప్రకటనలో తెలిపారు.అంకెల గారడితో రంకెలు చూపించి ఆశల పల్లకిలో ఊరేగించి బడ్జెట్ పెంచి చూపించినప్పటికీ లక్షల కోట్ల వడ్డీ చెల్లింపులకు చూపడం దిగజారిన దేశ ఆర్థిక పరిస్థితికి నిదర్శనమని ఆదాయ పన్నులు 12 లక్షల వరకు మినహాయింపు అనడం మధ్యతరగతి ప్రజలను వేతన జీవులను మభ్యపెట్టడానికేనని, 4 లక్షలు ఆదాయం దాటితే ఐదు శాతం వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు.కరీంనగర్ జిల్లా అభివృద్ధికి ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్లో నిధులు కేటాయించుకోలేకపోవడంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పూర్తిగా విఫలం చెందాడని, కోట్ల రూపాయలు నిధులు ఆశించిన జిల్లా ప్రజలకు బడ్జెట్ ఆశాభంగం కలిగిందని వెంకటస్వామి తెలిపారు.

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం జరిగింది

**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని, ప్రభుత్వం పంపించిన నివేదికలను కేంద్రం పెడచెవిన పెట్టిందని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆరోపించారు.. తెలంగాణ నుంచి ఎనిమిది మంది బిజెపి ఎంపీలు, అందులో ఇద్దరు కేంద్ర మంత్రులు ప్రాతి నిధ్యం వహిస్తున్నప్పటికీ బడ్జెట్లో ప్రత్యేక నిధులు ఏమీ లేవని మండి పడ్డారు.. నిర్మల సీతారామన్ తెలుగు బిడ్డ అయి ఉండి అందులోనూ దేశం అంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులు అని తెలుగు పద్యం చదివితే తాము ఆనందపడ్డామని కానీ క్షణాల్లోనే ఆనందాన్ని ఆవిరి చేశారని నరేందర్ రెడ్డి ఆరోపించారు.. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు మాత్రమే బడ్జెట్లో అధిక నిధులు కేటాయించడం బిజెపికి ఆనవాయితీగా మారిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.. కేంద్ర ప్రభుత్వ తీరుపైన కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్ లు రాష్ట్రానికి రావలసిన నిధులపై దృష్టి పెట్టాలని కోరారు.

## రైతు, MSME ఉద్యోగస్తులు, మధ్యతరగతి వర్గాలకు ప్రాధాన్యత

**- బిజెపి సీనియర్ నాయకులు పి. సుగుణాకర్ రావు,**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సంక్షేమము, అభివృద్ధికి ప్రాధా న్యతనిస్తూ రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల రుణ పరిమితి 5 లక్షల వరకు పెంపు, 7.7 కోట్ల కొత్త కిసాన్ క్రెడిట్ కార్డులు ఇవ్వడం, పప్పు దినుసుల కొనుగోలు, జాతీయ పత్తి కమిషన్ ఏర్పాటు, పండ్లు కూరగాయలకు నూతన పథకం, అదికోత్పత్తి వంగడాల పరిశోధనకు ప్రాధాన్యత రైతులకు లాభం చేకూర్చును న్నాయి. అలాగే సోలార్ విద్యుత్ , తదితర రంగాలకు ప్రాధాన్యత నిస్తూ మరో ప్రధాన రంగమైన MSME కీ అనేక ప్రోత్సాహకాలు ఇవ్వడం జరిగింది. ఉద్యోగస్తులు, మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఆదాయ పన్ను 12 లక్షల వరకు పెంచడం పెద్ద ఊరట. మౌలిక రంగాలైన రైల్వే, రోడ్లు, విమానాశ్రయాల విస్తరణకు ప్రాధాన్యత. స్టార్ట్ అప్ కంపెనీలకు రాయితీలు, భీమా రంగంలో ఎఫ్డిఐ పరిధి పెంపు లాంటి అనేక కొత్త పథకాల ద్వారా దేశం అభివృద్ధి వైపు ప్రయాణించనుంది.

## నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్లో కరీంనగర్కు నిరాశ మిగిల్చింది

**-గుంజపడుగు హరిప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు**



కేంద్ర బడ్జెట్ లో కొత్తపల్లి-మనోహరాబాద్ రైల్వే లైన్ కు మొండి చెయ్యి ఇచ్చారు.ఎంపి ప్రతిపాదిం చిన కరీంనగర్-హసన్ పర్తి రైల్వే లైన్ ప్రస్తావనే లేదని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.ఇక్కడి నుండి కాకినాడ పోర్టు అక్కడి నుండి చైనాకు గ్రానైట్ రవాణా ద్వారా ఆదాయం వచ్చే కరీంనగర్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ కూడ గాలికి వదిలేశారు .అదే విధంగా తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి విద్యా వైద్య ఇన్స్టిట్యూట్స్ కానీ సైనిక్ స్కూల్స్ గురించి కానీ ఎక్కడ ఈ బడ్జెట్ లో చెప్పలేదు. పెరిగిన జిల్లాల సంఖ్యకు అనుగుణంగా నవోదయ విద్యాలయాలు కేటాయింపు జరుగలేదు. ఈరాష్ట్రం నుండి బిజెపి ఎనిమిది మంది రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ కు ఎనిమిది మంది ఎంపీలు ఉండి కేంద్రంలో రెండు మంత్రి పదవులు ముఖ్యంగా మన కరీంనగర్ నుండి గెలిచిన ఎంపి గెలిచి మంత్రిగా ఉన్న బండి సంజయ్ కూడ మన కరీంనగర్ కు నిధులు తీసుకు రావడంలో విఫలం చెందాడు.అదే ఈరోజు బిఆర్ఎస్ పార్టీ ఎంపిలకు పార్లమెంటులో ప్రాతినిధ్యం ఉంటే మాత్రం కచ్చితంగా ఈ పరిస్థితి వచ్చేది కాదు. బిఆర్ఎస్ పార్టీ ఎంపి లు ఉన్నప్పుడు తెలంగాణ రావలసిన నిధుల కోసం పోరాటం చేసిన చరిత్ర తెలంగాణ ప్రజలకు తెలుసు. కేంద్ర ప్రభుత్వాన్ని బెదిరించే రాష్ట్రాలకు మాత్రమే అధిక నిధులు ఇస్తున్నారు కానీ మన ముఖ్యమంత్రి బడే బాయ్ అని కలివిడిగా ఉన్న కూడ మన తెలంగాణ రాష్ట్రాన్ని పట్టించుకోవడం లేదని గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో కూడ విఫలం చెందిందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

## సమ్మిళిత ప్రగతియుత బడ్జెట్ ఇదీ...

**- మాజీ మేయర్ సునీల్ రావు**



అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా ప్రగతిని, సంక్షేమ ఫలాలను అందించే విధంగా కేంద్ర ప్రభ ుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉంది. కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్.. వేతన శ్రమజీవులకు ఊరట కలిగించే విధంగా పలు నిర్ణయాలు తీసుకోవడం మంచి పరిణామం. ముఖ్యంగా ఆదాయ పన్ను విషయంలో రూ. 12 లక్షల వరకు ఎలాంటి ఇన్కమ్ టాక్స్ చెల్లించకుండా ఉండటం చాలామంది ఉద్యోగులకు ఆర్థికంగా మేలు చేస్తుంది. సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు 1.5 లక్షల కోట్లు కేటాయిం చడం వల్ల పారిశ్రామిక వికాసం కనిపించ నుంది. వారికి చే రుణాల పరిమితిని రూపాయలు ఐదు కోట్ల నుంచి పది కోట్లకి పెంచడం వల్ల చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసే వారికి మేలు జరగనుంది. రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితిని రూపాయలు మూడు లక్షల నుంచి ఐదు లక్షల పెంచడం తో అన్నదాతలకు ఆర్థికంగా తోడ్పాటు అందుతుంది. పండ్లు కూరగాయలు సాగు చేసే వారికి కొత్త పథకాలను ప్రవేశపెట్టడం శుభ పరిణామం.కొత్తగా వైద్య కళాశాలలో సీట్లు పెంచే నిర్ణయంతో పేద కుటుంబాల్లోని పిల్లలు వైద్యులుగా మారేందుకు అవకాశం ఉంటుంది. విద్యార్థుల విజ్ఞానాన్ని అందించేందుకు అటల్ టింకల్ యోజన ద్వారా మరిన్ని ల్యాబులు పెంచడం వల్ల కరీంనగర్ జిల్లాకు కూడా మేలు జరగనుంది. పట్టణం లోని పేద మహిళలకు రూపాయలు 30 వేల వరకు యూపిఐ లింక్ క్రెడిట్ కార్డులను ఇవ్వాలనే నిర్ణయం చాలా గొప్పది. ముఖ్యంగా కేంద్ర బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా ఉంది.

# అన్ని శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్-XI విజయవంతం

## - జిల్లా లో 30 మంది బాల కార్మికులకు విముక్తి - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్ నిర్వహిస్తున్నామని దానిలో భాగంగా జనవరి నెలలో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ విజయవంతమైందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. శనివారం ఎస్పీ మాట్లాడుతూ ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం ఒక్కో సబ్ డివిజన్ పరిధిలో ఒక సబ్- ఇన్స్ పెక్టర్, ముగ్గురు కానిస్టేబుల్స్,ఒక మహిళ కానిస్టేబుల్ ను ప్రత్యేకంగా కేటాయించి చైల్డ్ లైన్ తో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఈ సంవత్సరం



జనవరి 1 నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్-XI కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది ఇందులో 30 మంది బాలకార్మికులను గుర్తించి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచామని తెలిపారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుంది అని ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయిన వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. బాలకార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటా మని అన్నారు. పోలీ సు శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ -XI విజ యవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను,సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న జెసిబి యజమానులు

- పేరుకు పట్ట భూముల మట్టి
- గుట్టు సప్పుడు కాకుండా గుట్టలు మాయం
- నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు
- గృహ నిర్మాణదారుల వద్ద డబ్బు దండుకుంటున్న యజమానులు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న జెసిపి అలాగే ట్రాక్టర్ల యజమానులు ఎలాంటి అనుమతులు లేకుండా పట్ట భూములంటూ గుట్టలకు సమీపంలో ఉన్న భూములను నుండే అక్రమంగా మట్టి తరలిస్తూ గృహ నిర్మాణదారుల నుండి అలాగే రైతుల నుండి అధిక మొత్తంలో డబ్బులు దండుకోవడానికి అడ్డు అదుపు లేకుండా యేదచ్చగా మట్టిని తరలిస్తున్నారు. గుట్టలకు సమీపంలో ఉన్న పొలం రైతులను అడ్డుపెట్టుకొని అట్టి పొలాల పక్కన ఉన్న గుట్టలను సైతం మాయం చేస్తున్నారు అని ప్రజలు ఆరోపిస్తున్నారు. పొలం రైతుకు ట్రిప్ కు 50 రూపాయలు ఇస్తూ గృహ నిర్మాణాలకు మట్టిని తరలిస్తూ వారి నుండి ట్రిప్పుకు 600 నుండి 700 రూపాయలు వసూలు చేస్తూ గృహ నిర్మాణా దారులనడ్డి విరుస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అక్రమ మట్టిని తరలించిన అధికారులు చూచి చూడనట్టు ఉంటూ నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. గుట్టు సప్పుడు కాకుండా గుట్టలు మాయమైన సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై చందుర్తి డిప్యూటీ తాసిల్దార్ ను వివరణ కోరగా మట్టి తరలింపునకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని అక్రమంగా మట్టిని తరలించిన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## భారతదేశ ప్రజలను నిరాశపరచిన కేంద్ర బడ్జెట్

**- టి పి సి సి ఎలక్షన్ కమిషన్ కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు శశి భూషణ్ కాచే**

**సూర్య మంథని**



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ శనివారం పార్లమెంటులో ప్రవేశ పెట్టిన 2025-26 వార్షిక బడ్జెటు దేశ ప్రజలను నిరాశ పరిచిందని టిపిసిసి ఎన్నికల కమిషన్ కో ఆర్డినేషన్ కమీటీ సభ్యులు శశిభూషణ్ కాచె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ నుండి 8మంది బి.జె.పి ఎం.పి.లను ప్రజలు ఎన్నుకున్నా, రాష్ట్ర ప్రభుత్వం పలు ప్రాజెక్టులకు విజ్ఞప్తి చేసినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. బడ్జెట్లో తెలంగాణ ప్రస్తావన లేదని ఆయన ఆవేదన వ్యకం చేశారు. బడ్జెటు ప్రవేశపెట్టిన అనంతరం జాతీయ స్టాక్ మార్కెట్ కుప్పకూలడం వల్ల మధ్య తరగతి ప్రజల ఆశలు ఆవిరైనాయని, వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర, చట్ట బద్ధత పై ప్రస్తావన లేదని, కేంద్ర బడ్జెట్ కార్పోరేట్లకు అనుకూలంగా, పేదలకు వ్యతిరేకంగా వుందని ఆయన ఆరోపించారు.

## దళిత విలేకరిని పరామర్శించిన ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణానికి చెందిన దళిత విలేకరి చింతకుంట సాయికుమార్ ను గత నెల 24వ తేదీన గుర్తు తెలియని దుండుగులు దాడిచేయగా,అతడిని జగిత్యాల ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కాయితి శంకర్ పరామర్శించారు.దళిత విలేకరి పై దాడిచేయడం హేయమైన చర్య అని ఆయన అన్నారు.దాడిచేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠిన శిక్ష విధించాలని కోరారు.ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను కోరారు.

## తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శిగా శారద

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



తెలంగాణ చేనేత ఐక్యవేదిక మహిళా విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా కాల్వ శ్రీరాంపూర్ మండలం కునారం గ్రామానికి చెందిన సిరిపురం శారదను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గుజ్జే తార, జిల్లా చేనేత ఐక్యవేదిక అధ్యక్షుడు ఆడెపు శంకర్ లు శనివారం ఒక ప్రకటనలో ఉత్తర్వులు జారీ చేశారు.కునారం గ్రామానికి చెందిన స్వచ్ఛంద సేవకురాలు, సమాజ సేవలో ముందుండే వద్మశాలి నిస్వార్థ నాయకురాలు సిరిపురం శారదను నియమించినట్లు గుజ్జె తార తెలిపారు. గత కొద్ది రోజుల క్రితం సిరిపురం శారద జిల్లా ఉపాధ్యాక్షురాలుగా నియమితులై చేనేత ఐక్యవేదికలో చురుకైన పాత్ర పోషించి,శారద సంఘానికి చేసిన సేవలను గుర్తించిన రాష్ట్ర కార్యవర్గం రాష్ట్ర కార్యవర్గంలోకి కార్యనిర్వాహక కార్యదర్శిగా తీసుకోవడం హర్షించదగ్గ విషయమని సంఘం నాయకులు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ పద్మశాలి జాతి చైతన్యం కోసం చేనేత కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకముతో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర కమిటీకి, జిల్లా నాయకులకు శారద కృతజ్ఞతలు తెలిపారు. శారద ఎంపిక పట్ల కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాల పలువురు పద్మశాలి సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## నిత్యావసర వస్తువుల పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి, ఆర్జీ-3 ఏరియా జిఎం కమిటీ సభ్యులు ,లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ సభ్యులు ఎల్లంకి రామారావు జన్మదినాన్ని పురస్కరించుకొని కలవచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న నిరుపేద మహిళకు నిత్యావసర సరుకులు అందజేయడం జరిగింది. అనంతరం ఎల్లంకి రామారావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ మరియు నెలకు రూ.వంద - ఆపదలో అండ అనే స్ఫూర్తితో సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఎంతో అభినంద నీయమని, మధురమైన లక్షణాలను ఒక మంచి జ్ఞాపకంగా అందివ్వడానికి కృషి చేస్తున్న యువ బలగం సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈరోజు నా పుట్టినరోజు సందర్భంగా కలవచర్ల గ్రామంలో నివాసం ఉంటున్న నిరుపేద మహిళకు ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, కూరగాయలు అందివ్వడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా మీ మధురమైన క్షణాలను సాటి వారికి సహాయం చేసి మధురమైన జ్ఞాపకాలుగా మార్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డైరెక్టర్ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, మేకల మారుతి యాదవ్ సింగరేణి యువ బలగం సభ్యులు మొత్తుకురి రాజు, తాటి సదన్ గౌడ్, తొట్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం గ్రామ అధ్యక్షుడిగా బుర్ర రాజు

**సూర్య బోయినపల్లి**



మండలంలోని తడ గొండ గ్రామ శ్రీ రాజ రాజేశ్వర మున్నూరు కాపు సేవా సంఘం నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. సంఘ భవనం వద్ద సంఘ సభ్యులతో గౌరవ అధ్యక్షులు రేండ్ల కనకయ్య ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించరు. కాపు సంఘం అధ్యక్షుడిగా బుర్ర రాజు ,ఉపాధ్యక్షుడు చేపూరి లచ్చయ్య, చేపూరి వీరయ్య, కార్యదర్శి చేపూరి గణేష్, క్యాషియర్ చేపూరి మహిపాల్ లను నూతన కమిటీగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం కోసం నిరంతరం పనిచేస్తామన్నారు. మా మీద నమ్మకం ఉంచి మమ్మల్ని గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిందం రమేష్, మినుకుల శ్రీనివాస్, చిచ్చుల భూమయ్య, చేపూరి కనకయ్య, సింగరి మధు, మాజీ కుల సంఘ అధ్యక్షులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనములో కోడిగుడ్డు పెట్టలేమని మండల విద్యాధికారికి వినతి పత్రం

**సూర్య చందుర్తి**



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంలో కోడిగుడ్డు పెట్టడం సాధ్యం కాదని శనివారం రోజున మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్ యూనియన్ చందుర్తి మండల వర్కర్స్ చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక విద్యావనరుల కేంద్రంలో మండల విద్యాధికారి వినయ్ కుమార్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ ధరకు అనుగుణంగా ప్రభుత్వం చెల్లించే కోడిగుడ్డు ధర లేదని మార్కెట్ ధర ఎనిమిది రూపాయలు ఉంటే ప్రభుత్వం చెల్లించే ధర 5 రూపాయలు మాత్రమేనని విద్యార్థులకు కోడిగుడ్డు అందించడం ద్వారా చాలా నష్టపోతున్నామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండలం పద్మా నగర్ గ్రామంలో పద్మశాలి సేవా సంఘంలోని మార్కండేయని చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మార్కండేయ దేవాలయంలో మృత్యుంజయుడు చేనేత ఆది పురుషుడు శివ భక్త మార్కండేయుని 33వ మార్కండేయ జయంతిని పద్మశాలి కుల బాంధవులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం మానేరు వాగు నుండి భక్తులు గంగా జలాలు తీసుకొచ్చి శ్రీ శివ భక్త మార్కండేయనికి జలాభిషేకం చేశారు.దేవాలయంలో గాయత్రి హెూమం నిర్వహించారు.సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మార్కండేయ దేవాలయంలో మార్కండేయన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు రాపల్లి ఆనందం ప్రధాన కార్యదర్శి మచ్చ ఆంజనేయులు, ఉపాధ్యక్షులు అశోక్,రమేష్,యువజన సంఘం అధ్యక్షులు మచ్చ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కోడం రాకేష్,,కాంగ్రెస్ పార్టీ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మోర రాజు, పద్మా నగర్ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు మోర శ్రీకాంత్,కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

**సూర్య-కోరుట్ల**



పట్టణంలోని కాలువ గడ్డ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు శనివారం సాయంత్రము నిర్వహించిన ప్రత్యేక తరగతు లలో ఉత్తేజం కార్యక్రమంలో భాగంగా అల్పాహారం అందించ డం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యా యులు మోహన్ ప్రసాద్,కృష్ణ మోహన్ రావు, సైపుద్దీన్, యూసఫ్ అలీ, కృష్ణమాచారి, కిషన్, శంకరయ్య, అశోక్, లత,చంద్రశేఖర్, భూమేశ్వర్లు పాల్గొన్నారు.

# ఘనంగా మార్కండేయ జయంతి ఉత్సవాలు

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంతో పాటు భూపతిపూర్ గ్రామంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి ఉత్సవాలు ఘనంగా ఈ సందర్భంగా రాయికల్ మార్కండేయ స్వామి దేవస్థానంలో రుద్రాభిషేకం,గణపతి పూజ,స్వస్తి పుణ్యాహవాచనం, మంటపారాధన,మార్కండేయ స్వామి పూజ,రుద్ర హెూమం,పూర్ణాహుతి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.తదుపరి ఇటివలే మున్సిపాలిటీ పదవీ కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా చైర్మన్ మోర హన్మండ్లు, కౌన్సిలర్లు మ్యాకల కాంతారావు, శ్రీరాముల సువర్ణ సత్యనారాయణ,మ్యాకల అనూరాధ రమేష్,ఎలిగేటి లతీక అనిల్ లను, వైద్యుడు ఉదయ్ కుమార్‌లను పద్మశాలి సేవా సంఘం, యువజన సంఘం, పోపా సంఘ పెద్దలు ఘనం



గా సన్మానించారు.ఈ సందర్భంగా తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు మాట్లాడు తూ మార్కండేయ మహర్షి యొక్క జీవిత వృత్తాం తాన్ని వివరిస్తూ మార్కండేయ మహర్షి అత్యంత చిన్న వయసులోనే శివ భక్తి అలవర్చుకొని ముల్లోకాలకు ఆరాధ్య దైవంగా పూజలందుకుం టున్నారని, మార్కండేయ జయంతి సందర్భంగా సభ్యులందరికీ జయంతి శుభాకాంక్షలు తెలియ జేశారు.సంఘ సభ్యులు జయంతి ఉత్సవాలను చాలా అద్భుతంగా నిర్వహించారని మార్కండేయ దేవాలయాన్ని షెడ్డు నిర్మాణంతో, భక్తులకు సౌకర్యాలను కల్పించినందుకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవ సంఘం అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం, కార్యదర్శి మామిడాల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షు లు శ్రీరాముల సత్యనారాయణ,సిరిపురం రఘు, కోశాధికారి సిలివేరి నర్సయ్య,అష్టమ వాడ పెద్దలు, యువజన సంఘం అధ్యక్షులు సామల్ల సతీష్, కార్యదర్శి ఆడేపు రాజీవ్, ఉపాధ్యక్షులు ఎలిగ్గేటి సత్యనారాయణ, సింగని సతీష్, కోశాధి కారి బొమ్మకంటి నవీన్,సంయుక్త కార్యదర్శి అనుమల్ల చంద్ర తేజ,గంట్యాల ప్రవీణ్,సలహా దారులు అడేపు నర్సయ్య,పోపా అధ్యక్షులు ఎలిగ్గేటి రాజకిశోర్, ప్రధానకార్యదర్శి గుట్ట సత్యనారాయణ,గుట్ట యతి రాజం, గోపాల్, అశోక్,మహిళ సంయుక్త కార్యదర్శి కస్తూరి కృష్ణవేణి,కార్యవర్గ సభ్యులు తాటిపాముల లక్ష్మి,పద్మశాలి సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

**- ఉత్తమ పద్మశాలి ఉద్యోగులకు సన్మానం**

**సూర్య, సెంటినరీ కాలనీ**

పాలకుర్తి మండలం బసంత్ నగర్‌లో ఘనంగా మార్కం డేయ జయంతి వేడుకలను నిర్వహిం చారు. మార్కండేయ



ఫోటోకు పూలమాలతో పూజించి, జై మార్కండేయ స్మరణతో నినాదాలు చేశారు. మార్కండేయ జయంతి సందర్భంగా పద్మశాలి ఉత్తమ ఉద్యోగుల ను, గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన వారిని తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఆర్జీ-2 డివిజన్ ఓసీపీ-3 అసిస్టెంట్ సూపరింటెండెంట్ (క్లరికల్) గా పనిచేస్తున్న మెండే లక్ష్మయ్య-అనూష దంపతులు, సెక్యూరిటీ జమేదారుగా పనిచేస్తున్న వాయిలాల రమేష్-తిరుమలదేవి దంపతులను, 25 సంవత్సరాలుగా ఆక్టివ్ మైన్స్ రెస్క్యూ ట్రేనుడు పర్సన్ గా పనిచేస్తూ సిల్వర్ జూబ్లీ అవార్డు పొందిన హెడ్ ఓవర్మన్ ఎలిగేటి ఆనందం-సుజాత దంపతులు, ఓవర్మన్ పేరాల శ్రీనివాస్ మరియు పోలీస్ శాఖలో విశిష్ట సేవలకు పాలనాధికారి చే ప్రశంసాపత్రాలు పొందిన పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వోడ్నాల శ్రీనివాస్, సబ్ ఇన్స్పెక్టర్ ఆడెపు శారద, హెడ్ కానిస్టేబుల్ ఎలిగేటి మల్లేశం, కానిస్టేబుల్ వెంగళ అభిషేక్ లను చేనేత ఖాదీ కండువా కప్పి, మార్కండేయ దైవం ఫోటో జ్ఞాపికతో పాటు సన్మాన పత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు. మార్కండేయ వంశీయులైన పద్మశాలీలందరు ఐక్యతగా ఉంటూ, అన్ని రంగాలలో రాణించాలని, వందల సంఖ్యలో పనిచేస్తున్న సంస్థ/శాఖలలో అత్యుత్తమ సేవలందించి మన పద్మశాలీయులు ఉత్తమ ఉద్యోగులుగా ఎన్నికవ్వడం గర్వంగా ఉందని అన్నారు. మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య, ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం, అసోసియేట్ అధ్యక్షులు తాటిపా ముల రమేష్, ఉపాధ్యక్షులు మహేశుని వెంకటేశం, ఆడెపు శారద, సహాయ కార్యదర్శి బండి శ్రీనివాస్, చింతకింది రమేష్, కన్నం వెంకటేష్, తాటిపాముల కిషన్, గోనె విశ్వనాథం, కోట అశోక్, తాటిపాముల పోచాలు, మేన మహేందర్, బూర్ల వేణుగోపాల్, భీమయ్య సిరిపురం శ్రీధర్, భూలక్ష్మి సిహెచ్ రమేష్, బూర్ల నారాయణ, పృథ్వీరాజ్, సతీష్, రాజేశం తదితర పద్మశాలి సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3 డివిజన్ లో 99 శాతం బొగ్గు ఉత్పత్తి

**- జిఎం నరేంద్ర సుధాకరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్‌లో జనవరి నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. జనవరి నెలలో ఆర్.జి-3 ఏరియాకు నిర్దేశించిన 5.88 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 5.84 లక్షల టన్నులు అనగా 99 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 45.10 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి) వెలికితీత లక్ష్యానికి గాను, 43.01 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 95 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదే విధంగా 6.67 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనుల వారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ నవంబర్ నెలలో ఓసీపీ-1 గనికి నిర్దేశించిన 3.28 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 3.09 లక్షల టన్నులు అనగా 94 శాతం, ఓ.సి.పి-2 గనికి నిర్దేశించిన 2.60 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 2.74 లక్షల టన్నులు అనగా 105 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు.

## మార్కండేయ జాతర లో ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు

**సూర్య - కథలాపూర్**

మండలంలోని అంబారిపేట శ్రీ శివ భక్తి మార్కండేయ జాతర మహెూత్సవంలో శనివారం పాల్గొ ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పద్మశాలి సంఘం ఆద్వర్యంలో



నిర్వహించిన జాతర లో ఆలయ కమిటీ ప్రతినిధు లు,అర్చకులు ప్రభుత్వ విప్ కు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గ్రామ నాయకులు జవ్వాజి రవి, ఆదిరెడ్డి, రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుప తి,కాయితి నాగరాజు, పులి హరి ప్రసాద్, న్యావనంది శేఖర్ ఉన్నారు.

## సింగరేణి ఫారెస్ట్ నూతన అడ్వైజర్ గా ఎం.సి.ఫర్గెయిన్

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ అటవీ, పర్యావరణ నూతన అడ్వైజర్‌గా ఎం.సి.ఫర్గె యిన్‌ను యాజమాన్యం నియమిం చింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో ప్రిన్స్ ఫుల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ విధులు నిర్వహించి పదవి



విరమణ పొందారు. గతంలో 19 సంవత్సరాలు ఈ అడ్వైజర్ గా పనిచేసిన సురేందర్ పాండే డిసెంబర్-2023 లో తప్పుకున్నారు. ఈ సందర్భంగా నూతన అడ్వైజర్ శనివారం రామగుండం రీజియన్‌లో పర్యటించారు. మేడిపల్లి ఓసీపీ, ఆర్జీ-1 ప్రధాన నర్సరీ ని పరిశీలించారు.పదవీ బాధ్యత లను స్వీకరించిన తర్వాత మొదటిసారిగా విచ్చేసిన సందర్భంగా వారిని ఇల్లందు క్లబ్ నందు రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, ఆర్జీ-1 ఇంచార్జి జిఎం గోపాల్ సింగ్, 2ఏ ఏజెంట్ లిక్కిడి రమేష్, ఆర్జీ-1 ఫారెస్ట్ ఆఫీసర్ బానోత్ కర్ణ నాయక్, ఎస్టేట్స్ అధికారులు కనవేన ఐలయ్య, సాంబశివరావు, ఎన్విరోల్మెంట్ ఆఫీసర్ ఆంజనేయ ప్రసాద్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి, మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏపిఎ ప్రాజెక్ట్ లో 61 శాతం బొగ్గు ఉత్పత్తి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఏపిఎ డివిజన్ జనవరి నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టుకి జనవరి నెలలో నిర్దేశించిన 0.18 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.11 లక్షల టన్నులు అనగా 61 శాతం బొగ్గు ఉత్పత్తి తో పాటు, 0.13 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. సింగరేణి సంస్థలో కొత్తగా బదిలీ వర్కర్లు గా ఉద్యోగం లో చేరుతున్న వారు సంబంధిత అధికారులు, సూపర్వైజర్లు, సీనియర్ ఉద్యోగుల సలహాలు, సూచనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కోరారు.

## గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండలంలోని కాపులపల్లి, కనగర్తి గ్రామాల్లో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి



పర్యటించిన అనంతరం గ్రామాల్లో ఉన్న పలు సమస్యలను గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సానుకూలంగా స్పందించి సమస్యలను పరిశీలించి పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప,వైష్ చైర్మన్ మల్లరెడ్డి మరియు మాజీ ఎంపీటీసీ ఏడవెల్లి శంకర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, మాజీ వెలిచలా రాజయ్య గౌడ్, మరియు సింగిల్ విండో చైర్మన్ చింతపండు సంపత్,మల్లేష్ యాదవ్, గ్రామశాఖ అధ్యక్షులు చొక్కాన్న, తిరుపతి మరియు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ముత్యాల నరేష్, మండల అధ్యక్షులు జడల రాజు మరియు స్వామి, రాజు, సాయి, పోచలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా భక్త మార్కండేయ స్వామి జయంతి వేడుకలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండలం లోని పెద్ద బొంకూర్ గ్రామంలో భక్త మార్కండేయ స్వామి జయంతి పద్మశాలి సేవ సంఘం ఆధ్వర్యంలో



అంగరంగ వైభవంగా నార్వహించారు. భక్తి శ్రద్ధలతో దైవారాధనతో చిరంజీవి గా నిలిచారని పద్మశాలి నేతన్నల కుల దైవంగా పూజలందుకుం టున్నాడని కొనియాడారు.ఈ కార్యక్రమం లో పెద్ద బొంకూర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మిట్టపల్లి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు వేముల రామ్మూర్తి, మండల అధ్యక్షులు చిప్ప భాస్కర్, బూర్ల ధనుంజయ్, మిట్టపల్లి కనకయ్య, వేముల రాంచంద్రం, వెంగల కనకయ్య, మిట్టపల్లి కొమురయ్య, పర్ర కొమురయ్య, మిట్టపల్లి వెంకటేశం,వేముల సురేష్,బూర్ల కొమురయ్య, నాగుల మల్లేశం,గంటి నందం, వేముల రమేష్, వేముల భూమయ్య, బైరి వెంకటేశం, వెంగల కొమురయ్య,ఎలిగేటి శేఖర్,మిట్టపల్లి చందు, గుండు రాజ్ కుమార్, మాటేటి రాజ్ కుమార్, పర్ర ఆనంద్, పర్ర శ్రావణ్, గుండు అజయ్,గుండు వంశీ కృష్ణ, కొండబత్తుల సతీష్,మిట్టపల్లి శేఖర్,సామల చంద్రమౌళి, బూర్ల ప్రణయ్, పిల్లలమర్రి నంబయ్య పాల్గొన్నారు.

## క్రీడలు దేహదారుఢ్యాన్ని,మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

**- రాయికల్ ఎస్సై సుధీర్ కుమార్**

**సూర్య,రాయికల్**




క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుండి విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని ఎస్సై చిట్నేని సుధీర్ రావు అన్నారు.శనివారం రాయికల్ పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో 2024 -25 విద్యా సంవత్సరం స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై సుధీర్ రావు హాజరై,విద్యార్థుల మార్చ్ ఫాస్ట్ గౌరవ వందనం స్వీకరించి ఒలంపిక్ క్రీడాజ్యోతి వెలిగించి, స్పోర్ట్స్ జెండా ఎగరవేశారు. అనంతరం హీలియం గాలితో నింపిన రంగురంగుల బెలూన్లను ఆకాశంలోకి వదిలి ఆటలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కృష్ణవేణి పాఠశాలలో చదువుతోపాటు అన్ని రకాల కార్యక్రమాలు చేస్తున్నందుకు ముఖ్యంగా ఆటలు పిల్లల దేహానికి ఎంతో ముఖ్యమని దీనివల్ల జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుందని అన్నారు.క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటమిను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధనే ముఖ్యమని విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్న కృష్ణవేణి యాజమాన్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జూపల్లి తిరుపతిరావు,ప్రిన్సిపాల్ జూపల్లి వేణుగోపాలరావు,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు,పోషకులు తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం కమిషనరేట్‌లో ఆపరేషన్ స్మైల్ –XI విజయవంతం

## - 88 మంది బాలలకు విముక్తి - పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాసులు

**సూర్య-గోదావరిఖని**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆపరేషన్ స్మైల్-XI కార్యక్రమాన్ని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ శాఖల సమన్వయంతో విజయవంతంగా పూర్తి చేసినట్లు ఇక్కడ పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు తెలిపారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన, వదిలివేయబడిన, వివిధ కారణాలతో కిరాణం షాప్‌లలో, మెకానిక్ షాపులలో, హొటళ్లలో, వివిధ కంపెనీలలో లలో పనిచేస్తూ, రోడ్డు పై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే వారిని స్టేట్ హోమ్ కు పంపించడం జరుగుతుందని చెప్పారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్సై, నలుగురు సిబ్బందిని నియమించి టీం లుగా ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సంవత్సరం జనవరి 1 నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్-11 కార్యక్రమాన్ని కమీషనరేట్ వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, ఇందులో 88 మంది బాల బాలికలను గుర్తించినట్లు చెప్పారు. పెద్దపల్లి జిల్లాలో మొత్తం 14 మందిని గుర్తించి 2 కేసులు నమోదు చేసి నలుగురు బాలకార్మికులను విముక్తి చేసి పాఠశాల లో చేర్పించడం జరిగినదని తెలిపారు. మంచిర్యాల జిల్లా పరిధిలో మొత్తం 74 మందిని గుర్తించి ఒక కేసును నమోదు చేయడంతో పాటు ఇద్దరినీ పాఠశాలలో చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుందని, అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నా, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయిన వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 (చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్) వారికి లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. బాల కార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని సీపీ శ్రీనివాసులు అభినందించారు.

# ఘనంగా గద్దర్ జయంతి సభ

**సూర్య, వీణవంక**



గద్దరన్న జయంతిని పురస్కరించుకొని అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో గణేష్ కళాబృందం వారిచే గద్దరన్న జయంతి సభను చల్లూరు గ్రామ శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు.అనంతరం తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమంలో పాల్గొని తమ మాట, పాట, ఆట ద్వారా తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేసిన వీణవంక మండలంలోని కవులు, కళాకారులు 50 మందికి గద్దరన్న అవార్డు - 2025 ప్రధానం చేశారు. ఈ అవార్డుల ప్రధానోత్సవంలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ యువ నేత కొమ్మిడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ గద్దరన్న త్యాగం మరువలేనిదని, తను ఎన్నో ఉద్యమాలు చేసి తన మాట, పాట ద్వారా తెలంగాణ రాష్ట్రసాధనకు కృషి చేశారని కొనియాడారు. అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారు చేస్తున్న సేవలను కొనియాడుతూ ఒక మల్లారెడ్డిపల్లి లోనే కాకుండా ప్రతి గ్రామంలో ఫౌండేషన్ ఏర్పాటు చేసి సమాజానికి సేవ చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, చల్లూరు గ్రామ మాజీ సర్పంచ్ పొదిల జ్యోతి రమేష్, మాజీ ఎంపిటీసీ తాండ్ర శంకర్, మాజీ ఉప సర్పంచ్ గూడెపు సమ్మయ్య, అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, గణేష్ కళాబృందం అధ్యక్షులు గోనెల పెద్దన్న ముదిరాజ్, దరిపెల్లి మురళి, చిలువేరు శ్రీనన్న ముదిరాజ్ (మల్లాపూర్ మండలం) పెద్ది నారాయణ రెడ్డి, గడ్డం నారాయణ, మండలంలోని కవులు, కళాకారులు గద్దరన్న అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని గద్దరన్న జయంతి సభను విజయవంతం చేశారు.

# వేసవి విద్యుత్ డిమాండ్ మేరకు థర్మల్ కేంద్రాలకు బొగ్గు సరఫరా చేయాలి

- రోజుకు 2.6 లక్షల టన్నులకు తగ్గకుండా ఉత్పత్తి, రవాణా జరగాలి
- 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలి
- నాణ్యత, రక్షణతో కూడిన ఉత్పత్తికి ఏరియా జీఎంలు చర్యలు తీసుకోవాలి
- సింగరేణి సీఎండీ నేనావత్ బలరాం ఆదేశం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ప్రతి రోజూ 2.6 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని సంస్థ సీఎండీ నేనావత్ బలరాం ఆదేశించారు. రోజుకు కనీసం 17 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ను తొలగించాలని, తద్వారా బొగ్గు ఉత్పత్తిని పెంచుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి అన్ని ఏరియాల జనరల్ మేనేజర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. వేసవి సమీపిస్తుండటంతో దేశంలో విద్యుత్ డిమాండ్ పెరుగుతోందని. దీన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని ఏరియాలు కూడా ప్రణాళికాబద్ధంగా ఉత్పత్తిని పెంచాలని సీఎండీ ఎన్.బలరాం అన్నారు. కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ నుంచి వస్తున్న డిమాండ్ మేరకు రోజుకు 11 రేకులకు తగ్గకుండా బొగ్గు సరఫరా చేయాలని, అలాగే సింగరేణితో ఇంధన సరఫరా ఒప్పందాలు ఉన్న అన్ని విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గును సరఫరా చేయాలని స్పష్టం చేశారు. బొగ్గు సరఫరా విషయంలో రైల్వే విభాగంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. కొత్తగూడెం ఏరియా మెరుగైన ఉత్పత్తి సాధించడంపై ఏరియా అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. లక్ష్యాల సాధనలో వెనుకబడి ఉన్న ఏరియాలు పుంజుకొని పనిచేయాలన్నారు. బొగ్గు ఉత్పత్తి సాధనలో నాణ్యతకు, రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నాణ్యమైన బొగ్గును మాత్రమే వినియోగదారులకు సరఫరా చేయాలని, అలాగే ప్రతి కార్మికుడు కూడా స్వీయ రక్షణ పాటించేలా అవగాహన కల్పించాలన్నారు. నాణ్యత, రక్షణ విషయంలో ఏరియాలోని అన్ని స్థాయిల అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో జీఎం(కో-ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభాని, జీఎం(మార్కెటింగ్) రవి ప్రసాద్, జీఎం(సీపీపీ) ఐత మనోహర్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలు పాల్గొన్నారు.

# ధర్మారం లో ఘనంగా మార్కండేయ జయంతి

**సూర్య ధర్మారం**

శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి సందర్భంగా ధర్మారం మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో శనివారం నాడు మండలం లోని పద్మశాలి కుల బాంధవులు మరియు భజన పౌరులు మార్కండేయ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షులు వొడ్నాల శంకరయ్య, వొడ్నాల సతీష్, వొడ్నాల రాజ్ కుమార్,బుధారపు నరేష్,బుధారపు రాజశేఖర్, సాంబారి అంజి, సిరిమల్లె మోహన్, ఎలిగేటి మల్లేష్, ఎలిగేటి మహేందర్, విట్ట రవి, అమరపెల్లి మల్లేశం,ఇప్పలపల్లి సురేందర్, గడ్డం శ్రీనివాస్, గుండేటి రాజేశం, వేణు, ఆలయ ప్రధాన అర్చకులు నడిమెట్ల రాజేశం పాల్గొన్నారు.

# సరఫరా పరిశీలనకు స్పెషల్ డ్రైవ్


## - కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య సిరిసిల్ల టౌన్**

రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని తాగునీటి సరఫరాలో లోపాలు తలెత్తకుండా కార్యాచరణ సిద్ధం చేయాలని,జిల్లాలోని అన్ని గ్రామాల్లో తాగునీటి సరఫరాను పరిశీలించేందుకు ఈ నెల 1వ తేదీ నుంచి 12 వ తేదీ వరకు అధికారులు ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాలు జారీ చేశారు.రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఇటీవల జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీఓలు,మిషన్ భగీరథ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు.

# మాదిగ లాయర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ

**సూర్య-గోదావరిఖని**



మాదిగల ఆకాంక్షను చాటేందుకే ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరగబోయే 'లక్ష దప్పులు-వేల గొంతులు' కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మాదిగ లాయర్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని కోర్టు నుండి దప్పులతో న్యాయవాదులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది బల్మూరి అమరేందర్ రావు మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో మునుపెన్నడూ జరగని అతిపెద్ద సాంస్కృతిక మాదిగ సామాజిక వర్గం వారు లేవనెత్తడం జరుగుతుందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏబిసిడి వర్గీకరణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. షెడ్యూల్డ్ కులాల వర్గంలో ఉప-వర్గీకరణ డిమాండ్ అనేది సమంజసమేనని, రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనవసర రాజకీయాలకు పోకుండా న్యాయపరంగా, చట్టబద్ధంగా జరగాల్సిన ఎస్సీ వర్గీకరణను వెంటనే చేపట్టాలని అమరేందర్ రావు సూచించారు. మాదిగ లాయర్ ఫెడరేషన్ అధ్యక్షులు జూపాక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు ఎస్సీలలో ఉండే 59 ఉపకులాలకు అందాలని మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్నారని, ఆయన చేస్తున్న ధర్మ బద్ధమైన పోరాటానికి అన్ని వర్గాల ప్రజలు మద్దతు పలకాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్, జె.శ్రీనివాస్, ఎస్.సంజయ్ కుమార్, న్యాయవాదులు పెరక మనోహర్, పెద్దెల్లి ప్రకాష్, ఆసంపల్లి రవి, ఇరుగురాళ్ల సంతోష్, పులిపాక రాజ్ కుమార్, బిజెపి రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి, దళిత సంఘాల నాయకులు బొంకూరి మధు, కోటగిరి పాపయ్య, మైస రాజేష్, మిట్టపల్లి రాజేందర్, కన్నూరి ధర్మేందర్, పల్లె బాబు, కాసిపాక రాజయ్య, మడిపల్లి దశరథం, జీవన్, వడ్లూరి శ్రీనివాస్, కోటిపల్లి దుర్గాప్రసాద్, దాసరి ఎల్లయ్య, పల్లె రాజయ్య, శైలజ తదితలతో పాటు అధిక సంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు.

# సింగరేణి సిఅండ్ఎండిగా "బలరాం"

## - రెండోసారి పదవి కాలం పెంచుతూ ఉత్తర్వులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ లోని అతి పెద్ద సంస్థ అయిన సింగరేణి సంస్థ సిఅండ్ఎండిగా నేనావత్ బలరాం నాయక్ పదవీ కాలం పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. సింగరేణి సంస్థలో డిప్యూటేషన్‌పై డైరెక్టర్(ఫైనాన్స్)గా ఆయన విధులలో కొనసాగుతున్నాడు. ఈ క్రమంలో 2023 వ సంవత్సరంలో డిసెంబర్‌లో ఆయనకు సిఅండ్ఎండిగా పదవి బాధ్యతలు అప్పగించా రు. ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్(ఐఆర్ఎస్) కు చెందిన ఇతనికి తిరిగి మరోమారు సంవత్సరం కాలం సిఅండ్ఎండిగా డిప్యూటేషన్ కొనసాగిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సహజంగా మూడేళ్లు లేదా ఐదేండ్లకు మించి డిప్యూటేషన్ రాదు. ఈ క్రమంలో ఐఆర్ఎస్(2010) బ్యాచ్ కి చెందిన 6వ సంవత్సరం డిప్యూటేషన్ పదవీకాలం కొనసాగిస్తూ డీఓపీటీ ఉత్తర్వులు జారీ చేసింది. సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ ఇప్పటివరకు 5 కోట్ల మొక్కలతో 14,680 హెక్టార్లను ప్లాంటేషన్ కిందకు తీసుకొని రావడం జరిగింది.అలాగే గ్రామస్తులకు 2.25 కోట్ల మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు.

# రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థికి సన్మానం

**సూర్య,రాయికల్**



రాష్ట్ర స్థాయి ఇంగ్లీష్ ఓలంపి యాడ్ ప్రతిభ పోటీలలో ప్రథమ స్థానం లో నిలిచిన రాయికల్ మండలం కొత్తపేట్ ఉన్నత పాఠశాల విద్యార్థి షేక్ ఖలీల్ ను ఘనంగా సన్మానించి,ఇంగ్లీష్ ఉపాధ్యాయులు చిరంజీవిని అభినందించారు. హైదరాబాద్‌లోని అనురాగు యూనివార్సిటీ లో ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనవరి 31 న నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఇంగ్లీష్ ఓలంపియాడ్ ప్రతిభ పోటీలలో విద్యార్థి షేక్ ఖలీల్ ప్రథమ స్థానం లో నిలిచాడు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థినీ అభినందించారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు బి. వేణుగోపాల్ రావు, ఉపాధ్యాయులు దాసరి కృష్ణ హరి, చెట్పల్లి బాపురావు, ద్యావనపల్లి సురేందర్, గడికొప్పుల నరేష్, పద్మావతి, స్వప్న, గంగాధర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ కేటాయింపులో తెలంగాణపై నిర్లక్ష్యం

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ: 3**

తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం మరో మారు విస్మరించిందని నేడు జరిగిన బడ్జెట్ కేటాయింపుల్లో మరోసారి తెలంగాణ రాష్ట్రానికి నిరాశే ఎదురైందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్(2025-26) పై ప్రభుత్వ విప్ స్పందిస్తూ అన్ని వర్గాలను నిరాశపర్చిన బడ్జెట్ ఇదని,వరుసగా ప్రజలకు పదోసారి నిరాశే మిగిలిందన్నారు. రాజీవ్ గాంధీ, పి.వి. నరసింహారావు,డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రులుగా ఉన్న సమయంలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లు దేశాన్ని మరో స్థాయికి తీసుకెళ్లాయనీ తెలిపారు. గత పది సంవత్సరాలతో పాటు ప్రస్తుత బడ్జెట్ పూర్తిగా విఫలమై దేశ పురోగతిని అడ్డుకున్నాయన్నారు. ప్రజలను గందరగోళపర్చడమే ప్రధానమంత్రి మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లక్ష్యమని స్పష్టమైందనీ,పేదలు,యువత, రైతులు,మహిళలు.. ఈ నాలుగు వర్గాలను అభివృద్ధి ఇంజిన్‌లుగా పేర్కొన్న కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో చెప్పిన నాలుగు వర్గాలకు పూర్తిగా నిరాశే మిగిలిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 8 మంది బిజెపి పార్లమెంటు సభ్యులు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న సాధించింది సున్నా అని అన్నారు. కేవలం ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదన్నారు. మొదటి నుంచి కేంద్ర ప్రభుత్వం ఇదే దోరణిని



ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నదనీ దుయ్యబట్టారు. ఢిల్లీ, బీహార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర బడ్జెట్ తయారు చేసినట్టు ఉందని అన్నారు. ఐదు సార్లు బడ్జెట్‌లో బీహార్ అంశాలను ప్రస్తావించారనీ బడ్జెట్‌లో తెలంగాణ అంశం కానీ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు గురించి మాట్లాడ లేదని తెలిపారు. విభజన హామీలు, ట్రైబల్ యూనివర్సిటీ గురించి చెప్పలేదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని బడ్జెట్‌లో నిర్లక్ష్యం చేశారని,తెలంగాణతో తమకు బంధం లేదని ఈ రోజు బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరూపించింది అని ధ్వజమెత్తారు.

## 'ఖని' లో ఘనంగా భక్త మార్కండేయ జయంతి

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం కార్పొరేషన్ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బండారి రాజమల్లు ఆధ్వర్యంలో శనివారం భక్త మార్కండేయుని జయంతి వేడుకల సందర్భంగా పట్టణంలోని మార్కండేయ కాలనీ శివాలయంలో అభిషేకము, మృత్యుంజయ హెూమాన్ని నిర్వహించారు. పద్మశాలి కుల దైవం అయినటువంటి మృత్యుంజయుడు మార్కండేయుని చిత్రపటానికి పూలమాలలను భక్తి భావంతో అర్పించారు. ఈ వేడుకలకు మార్కండేయ శివాలయం ఉత్సవ కమిటీ అధ్యక్షులు మంచికట్ల బిక్షపతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బ్రహ్మ తన నుదుటిన 16 సంవత్సరాల ఆయుష్షు ఇచ్చినప్పటికి తను శివారాధన, భక్తి శ్రద్ధలతో నియమ నిష్ఠలతో గురువుల పట్ల వినయ విధేయలతో యమధర్మరాజుని ఎదురించి చిరంజీవిగా నిలిచాడు. మార్కండేయ పురాణం రాసి నేడు మానవజాతికి ఆదర్శ ప్రాయుడయ్యాడని కొనియాడారు. నేడు మార్కండేయ పద్మశాలి నేతన్నల కుల దైవంగా పూజలందుకుంటున్నారని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ముఖ్య సలహాదారుల కొండి లక్ష్మీపతి, పద్మశాలి సేవా సంఘం ముఖ్య సలహాదారులు సిరిపురం మాణిక్యం, పద్మశాలి సేవా సంఘం మాజీ అధ్యక్షులు వంగవీరస్వామి, జానకి రాములు, తవటం రాజేశం, తాటిపాముల రాజేష్, పోపా అధ్యక్షులు వద్దేపల్లి దినేష్. యువజన సంఘం అధ్యక్షులు మాటేటి సతీష్, ప్రధాన కార్యదర్శి బొద్దుల వేణు, గుండేటి ప్రభాకర్, తుమ్మ కొమురయ్య, యైటింక్లయిన్ కాలనీ పద్మశాలి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి సాంబారి రాజేష్, లక్ష్మణ్, కుంట కుమార్, అడిసర్ల మధు తదితరులతో పాటు పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**సూర్య వేములవాడ**

వేములవాడ పట్టణానికి చెందిన మైలారం రాము సుమారు 10 మందితో పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయంతో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలన్నా రాష్ట్రంలోని ప్రజలకు న్యాయం జరగాలన్న కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమైతుందని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీలో ఎంతో క్రియాశీకలంగా పనిచేస్తున్న సరైన గుర్తింపు దక్కలేదని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, డైరెక్టర్ వస్తాదు కృష్ణ, నాయకులు చిలుక రమేష్, గుర్రం తిరుపతి, దూలం భూమేష్ గౌడ్,సిరిగిరి శ్రీకాంత్, బాబున్, పోతారం రాజబోసు , చేరినవారు చింతల తాడెం దేవయ్య, చింతల తాడెం శ్రీను, మల్లేశం, మర్రిపల్లి మైసయ్య , పోతారం రమేష్, రాజు తదితరులు ఉన్నారు.




## మాజీ కౌన్సిలర్ అనురాధ రమేష్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణ 11వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ మ్యాకల అనురాధ రమేష్ పదవీకాలం పూర్తయిన సందర్భంగా రాయికల్ పట్టణ,మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మ్యాకల అనురాధ దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు.యూత్ కాంగ్రెస్ సభ్యులు మాట్లాడుతూ మాజీ కౌన్సిలర్ అనురాధ రమేష్ పట్టణ ప్రజలకు విశేష సేవలు చేశారని, ప్రజలతో మమేకమై మంచి గుర్తింపు పొంది,బిఆర్ఎస్ అధికారంలో ఉన్న, కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఉండి,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రోత్సాహంతో రాయికల్ పట్టణ అభివృద్ధికి తోడ్పడ్డారని,ప్రతి కార్యకర్తకి తోడుగా ఉన్నారని,రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు పొందాలని యూత్ కాంగ్రెస్ నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో రాయికల్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జక్కుల సాగర్, సంతోష్, మసూద్, మహేష్,జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మొహమ్మద్ షాకీర్, జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాకేష్ నాయక్, మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బాపురపు రాజీవ్, జలపతి, గంగాధర్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బత్తిని నాగరాజు,శివకుమార్ సీనియర్ నాయకులు దివాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కు ఘన సత్కారం


**సూర్య వేములవాడ**



వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా మేదరి కుల బాంధవుడు యువకుడు పట్టణానికి చెందిన కనికరపు రాకేష్ ను ప్రభుత్వం నియమించగా శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల మేదరి కుల సంఘం ఆధ్వర్యంలో కుల బాంధవులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బోయిన్ పల్లి మండల మేదర సంఘం అధ్యక్షులు గుల్ల రాజయ్య మాట్లాడుతూ మేదరి కుల సంఘాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి మేదరి కుల యువకునికి వైస్ చైర్మన్ గా అవకాశం కల్పించడం చాలా సంతోషకరమని, మేదరి కులాన్ని ప్రభుత్వం అన్ని రంగాల్లో ఆదుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి మండలం సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## భూషణ్ రావు పేట పాక్స్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య - కథలాపూర్**



మండలంలోని భూషణ్ రావు పేట పి ఎ సి ఎస్ కేంద్రం ను శనివారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేశారు. బ్రాంచ్ లైసెన్సు, బిల్ బుక్స్, స్టాక్ వివరాల రిజిస్టర్ లను పరిశీలించారు. రైతుల భూములలోని ఎకరాల ఆధారంగా యూరియాను అందించాలని సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా డిసివో మనోజ్ కుమార్, తహశీల్దారు వినోద్ కుమార్, ఎంపిడిఓ శంకర్,వ్యవసా యాదికా యోగిత, సి ఇ వో అరుణ్ తదితరులు ఉన్నారు.

## స్త్రీనిధి రుణాలు చెల్లింపులు పాస్ మిషన్ ద్వారా వసూళ్లు చేయాలి

### - జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్

**సూర్య జగిత్యాల**




స్త్రీనిధి రుణాలకు సంబంధించి ఇక నుండి రుణ వాయిదాలు పాస్ మిషన్ ద్వారానే వాయిదాలు వసూళ్లు చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో గ్రామ మహిళ సమాఖ్య,పట్టణ మహిళ సమాఖ్య ప్రతినిధులకు స్త్రీనిధి పాస్ మిషన్ లను పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.వాయిదాల రికెవరికి సంబంధించి బ్యాంకులకు వెళ్లకుండా నేరుగా గ్రామ ఐక్య సంఘం,పట్టణ స్లమ్ సమాఖ్య వద్ద ఉన్న పాస్ బుక్ ద్వారా చెల్లింపు లు చేసుకోవచ్చునని వీటిని సద్వినియోగం చేసుకొని వాయిదాలు సక్రమంగా జరిగేలా వి.ఓ.ఏ.లు,ఆర్.పి.లు చూడాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో స్త్రీనిధి ఆర్.ఎం. రామ్ నారాయణ, డిపియం లు భారతి, మల్లేశం, మెప్మా ఏ.ఓ. శ్రీనివాస్, డి.ఎం.సి. సునీత, సి.ఓ. శరణ్య,స్త్రీ నిధి అసిస్టెంట్ మేనేజర్లు రాణి,సాహిత్య,గీతాంజలి,పలువురు స్రీనిధి సిబ్బంది, ఆయా గ్రామ సమాఖ్య ప్రతినిధులు, వి.ఓ.ఏ.లు,ఆర్.పి.లు పాల్గొన్నారు.

## వారసంతలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం చేసిన పోలీస్ సిబ్బంది.

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని వారసంతలో గత కొన్నేళ్లుగా ఉన్నటువంటి ట్రాఫిక్ సమస్య రాయికల్ ఎస్సై సుధీర్ రావు పరిష్కరించారు.ఈ సందర్భంగా భారీ వాహనాలు,ఫోర్ వీలర్ వాహనాలు వారసంతగుండా వెళ్లకుండా,భారీకేడ్లను ఏర్పాటు చేశారు.అలాగే వారసంతలో తోపుడు బండ్లు నడిరోడ్డు మీదికి వచ్చి ప్రజలకు ఇబ్బంది కలగకుండా,నడిరోడ్డు మీద తోపుడుబండ్లను పెట్టే వారి వివరాలను కానిస్టేబుళ్లు సేకరించి, వారసంతకు వచ్చే ప్రజలకు ఇబ్బంది కలిగించద్దని వారికి సూచించారు.నడిరోడ్డు మీద తోపుడుబండ్లను పెట్టినట్లయితే, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి కృషి చేసిన రాయికల్ ఎస్సైని, కానిస్టేబుళ్లను ప్రజలు ప్రశంసించారు.



## గ్రామాల అభివృద్ధికి 5.35 కోట్లు మంజూరుపై హర్షం

### - సీఎం, మంత్రులు, ప్రభుత్వ విప్ చిత్రపటాలకు పాలాభిషేకం

**సూర్య వేములవాడ**

వేములవాడ రూరల్ మండల గ్రామాల అభివృద్ధి కోసం 5 కోట్ల 35 లక్షలు నిధులు మంజూరు చేయడంపై కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగాఎస్సీ సెల్ అధ్యక్షులు నేదూరి రమేష్, రూరల్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రోమాల ప్రవీణ్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తాలో సిఎం రేవంత్ రెడ్డి,మంత్రులు, పొన్నం ప్రభాకర్, సీతక్క, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం, చేసి, టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేస్తున్నారని అన్నారు, గత ప్రభుత్వం చేయని అభివృద్ధి, సంవత్సరం కాలంలోనే కాంగ్రెస్ పార్టీ చేసిందని, పట్టణంతోపాటు గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వ పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ రోండి రాజు, మాజీ ఎంపీపీ రంగు వెంకటేశం, ఎఎంసి డైరెక్టర్ పాలకుర్తి పరశురాం, యూత్ కాంగ్రెసనాయకులు, గ్రామా శాఖ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## చర్చి ని ప్రారంభించిన మాజీ మంత్రి కొప్పుల

**సూర్య ధర్మారం 02**

ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామంలో నూతనగా నిర్మించిన సి.యస్.ఐ వెస్లీ చర్చ్ ని శనివారం నాడు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన అయన ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా క్రైస్తవ సోదరీ సోదరీమణులకు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శుభాకాంక్షలు తెలిపారు.అంతకు ముందు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ని ఆహ్వానించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయనను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మేడారం ప్యాక్స్ చైర్మెన్ ముత్యాల బలరాం రెడ్డి,ధర్మారం మాజీ సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు పూసుకూరి జితేందర్ రావు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి మాజీ ఎం పి టీ సీ దాడి సదయ్య ,మాజీ వైస్ చైర్మెన్ చొప్పరి చెంద్రయ్య తది తరులు పాల్గొన్నారు.

## రజిని ఫెర్టిలిటీ సెంటర్లో శ్రీ లక్ష్మీ మహేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా

# ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం ప్రారంభం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఉత్తర తెలంగాణ జిల్లాలో ప్రఖ్యాతిగాంచిన మరియు ప్రముఖ సంతాన సాఫల్య కేంద్రమైన రజిని ఫెర్టిలిటీ సెంటర్లో శ్రీ లక్ష్మీ మహేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రతి ఏటా నిర్వహించే ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని ఘనంగా ప్రారంభించడం జరిగింది. దానిలో భాగంగా ఈ రోజు రెనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధినేత ప్రో.డాక్టర్ బంగారి స్వామి, వారి సతీమణి రజనీ ఫెర్టిలిటీ సెంటర్ చైర్ పర్సన్, సీనియర్ ఇన్ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డా.బంగారు రజిని ప్రియదర్శిని జ్యోతి ప్రజ్వలన ద్వారా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా డా.రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ సుమారు రెండు లక్షల రూపాయలు వరకు ఖర్చు అయ్యే సంతాన సాఫల్య వైద్యానికి ఈ క్యాంపులో నమోదు చేసుకు దంపతులకు కేవలం ?.1,49,999/- లకు మాత్రమే అందించడం జరుగుతుందని అన్నారు. ఈ క్యాంపు 1/02/2025 నుండి 28/02/2025 వరకు నిర్వహిస్తున్నామని, దీనిలో నమోదు చేసుకున్న వారినుండి లక్కీ డ్రా ద్వారా పది మంది దంపతులను ఎంపిక చేసి వారికి ఉచితంగా %×ఎఖీ% చికిత్సను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ విధంగా గత 4 సంవత్సరాలుగా ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని భవిష్యత్తులో కూడా ప్రతి ఏడు నిర్వహిస్తామని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశ ముఖ్య అతిథి ప్రో.డా.బంగారి స్వామి మాట్లాడుతూ తన తల్లిగారైన కీ.శే.బంగారి లక్ష్మి స్మారకార్థం ప్రతి సంవత్సరం ఎన్నో సేవా



కార్యక్రమాలు నిర్వహిస్తామని దాంట్లో భాగంగా ఉచిత కీలు మార్పిడి వైద్య శిబిరం కూడా వచ్చే ఏప్రిల్ నెలలో ఏర్పాటు చేస్తామని అన్నారు. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయినా కూడా మా అందరినీ ఉన్నత విద్య వంతుల్ని చేయడంలో మా తల్లి పాత్ర మరువలేనిది అని,మాకు మంచి విలువలతో కూడిన విద్యా బుద్దులను మాకు నేర్పించడం ఆమె చలవే అని అన్నారు. మా జీవితం పూర్తిగా వైద్య సేవకే అంకితం అని అన్నారు, వైద్య రంగంలో వచ్చే ప్రతి ఆధునిక మార్పులను తాము ఎప్పటికప్పుడు గమనిస్తూ పేషెంట్లకు ఎప్పటికప్పుడు తగిన మార్పుల ద్వారా ఆధునిక వైద్య విధానాలు అమలు చేయడంలో ఉత్తర తెలంగాణలోనే రెనే హాస్పిటల్స్ ముందుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా.రవీంద్రా చారి, సీనియర్ ఫీజేషియన్ డా.నిఖిల్ లక్ష్మణ్, క్రిటికల్ కేర్ వైద్యులు డా.కృష్ణారెడ్డి, హాస్పిటల్ నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ రావు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్ లతో పాటు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.





# వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందిస్తున్నాము

**- సూపరింటెండెంట్ ఇంజనీర్ మేక రమేష్ బాబు**

**సూర్య కరీంనగర్ టౌన్**

వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందిస్తున్నామని కరీంనగర్ సర్కిల్ కార్యాలయం సూపరింటెండెంట్ ఇంజనీర్ మేక రమేష్ బాబు అన్నారు.శనివారం రోజున ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా కరీంనగర్ జిల్లాలో మొత్తము 5,54,292 విద్యుత్తు సర్వీసు కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో వ్యవసాయ సర్వీసు కనెక్షన్లు 1,9 210 కలవు వీటికి 96, 33/11 కేవీ సబ్ స్టేషన్ల ద్వారా అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్తును నిరంతరంగా అందిస్తున్నామన్నారు వేసవికాలంలో అదనపు పి టి ఆర్ ఏర్పాటు చేయడం, పిటిఆర్ సామర్థ్యం పెంచడం జరిందని తెలిపారు. కరీంనగర్ హెడ్ క్వార్టర్లో గల బ్యాంకు కాలనీ , వాటర్ వర్క్స్ హౌసింగ్



బోర్డ్ కాలనీ, ఉజ్వల పార్కు, సప్తగిరి కాలనీ ,సాయి నగర్ , హుజురాబాద్ కోరికల్లో సామర్థ్యం పెంచడం జరిగింది అని అన్నారు. కరీంనగర్ రూరల్ డివిజన్లో రేణిగుంట,సీ అండ్ ఓ సిరిసిల్లలో రాచర్ల తిమ్మాపూర్ ,జెపి నగర్ ,మోహిని కుంట, బోనాల, వట్టెముల, మల్లారంలలో అదనపు పి టి ఆర్ లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలో ఓవర్లోడ్ డి టి ఆర్ లు 428 ని గుర్తించడం జరిగింది అందులో 255 డిటిఆర్లకు %ూాఎంశ్రీ ఋ= శీతీ ఙుఅష్ఞుఅవివఎవత్% ఏర్పాటు చేయడం జరిగింది మిగతా డి టి ఆర్ లకు ఫిబ్రవరి మాసంలో పూర్తి చేయడం జరుగుతుందని, ప్రకృతి వైపరీత్యాల సమయంలో గాని, మెయింటెనెన్స్ సమయంలో గాని, ఇతర కారణాల చేత గాని ఒక లైన్ లో లేదా సబ్ స్టేషన్ లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిన/ని లుపవలసిన సమయంలో ఆయా లైను లేదా సబ్ స్టేషన్ పరిధి లోగల విద్యుత్ వినియోగదారులకు ప్రత్యామ్నాయ లైను(ఇంటర్ లింకు లైన్) ద్వారా విద్యుత్ సరఫరా చేసేందుకు ఇంటర్ లింక్ లైన్ వ్యవస్థ ను ఏర్పాటు చేశామని కరీంనగర్ సర్కిల్ ఎం రమేష్ బాబు సూపెరింటెండింగ్ ఇంజనీర్ తెలిపారు.ఈ సమావేశంలో డిఇలు జంపాల రాజం కె కాళిదాసు ఏఈలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి ముర్ము పై సోనియా , రాహుల్ చేసిన వ్యాఖ్యలపై బిజెపి ఎస్టి మోర్చా నిరసన

**సూర్య కరీంనగర్ టౌన్**

రాష్ట్రపతి ముర్ము పై కాంగ్రెస్ అధినేత, ప్రతిపక్ష నేత రాహుల్ రాహుల్ గాంధీ, సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలపై కరీంనగర్ జిల్లా బిజెపి ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు కట్ట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం రోజున తెలంగాణ చౌక్ లో నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగాబిజెపి ఎస్టి మోర్చా నేతలు, ఇతర నాయకులు కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి రాహుల్ గాంధీ , సోనియా గాంధీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్, ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ నాయక్, జిల్లా అధ్యక్షులు కట్టా రాజ్ కుమార్ లు మాట్లాడుతూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్, సోనియా గాంధీ స్పందించిన తీరు సరికాదన్నారు. రాష్ట్రపతి ప్రసంగం 'వెరీ బోరింగ్. నో కామెంట్' అని రాహుల్ అంటే సోనియా గాంధీ 'పూర్ లేడీ. చదివీ చదివీ చివరకు అలసిపోయారని, అంత చదవాల్సింది కాదని



విద్దూరంగా , హేళనగా వ్యాఖ్యానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. దేశంలోనే అత్యున్నతమైన రాజ్యాంగ పదవి రాష్ట్రపతి హోదాలో ముర్ము ఉన్నప్పటికీ అగౌరపరిచేలా , కించపరిచేలా రాహుల్ గాంధీ సోనియాగాంధీ వ్యాఖ్యలు చేయడంసిగ్గుచేటన్నారు.ఆదివాసీలను అవమానించడం కాంగ్రెస్‌కు అలవాటేనన్నారు. ఇప్పటికైనా రాహుల్ , సోనియా లు బుద్ధి మార్చుకొని తక్షణం రాష్ట్రపతికి క్షమాపణ చెప్పాలని, లేకపోతే ఈ విషయాన్ని ఇంతటితో విడిచిపెట్టమని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.. ఇట్టి నిరసన కార్యక్రమంలో బిజెపి నాయకులు నాంపల్లి శ్రీనివాస్, కొడిత్యాల సురేష్, మామిడి చైతన్య, రమేష్, సౌత్ జోన్ అధ్యక్షురాలు బండారి గాయత్రీ దేవి, ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు సుబ్బులు బిజిలి సారయ్య, అనిల్ , జిల్లా కార్యదర్శి మొగిలి శ్రీనివాస్ , నాయకులు రవి నాయక్ , లొకిని శ్రీనివాస్ కట్ట సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# అంకెల గారడీతో రంకెలు చూపించారు

**- సామాన్యులకు అందని ద్రాక్షగా నిరాశ జనకంగా కేంద్ర బడ్జెట్**

**- ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**

**సూర్య కరీంనగర్ టౌన్**



ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రి బడ్జెట్ దేశ ప్రజలను అంకెల గారడీతో రంకెలు చూపించింది. ఆశల పల్లకిలో ఊరేగించి ఉసురుమనిపించింది. బడ్జెట్ పెంచి చూపించినప్పటికీ లక్షల కోట్లు వడ్డీ చెల్లింపులకు చూపడం దిగజారిన దేశ ఆర్థిక పరిస్థితికి నిదర్శనంగా కనిపిస్తుందన్నారు. పేదరికం నుండి 25 కోట్ల మందిని బయట తీసుకొస్తే ఆకలి సూచికలో ప్రపంచంలో 102వ స్థానం నుండి 107వ స్థానానికి ఎలా దిగజారిందో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ చెప్పాలి. తగ్గుతున్న తలసరి ఆదాయం దేనికి సంకేతమో అర్థం చేసుకోవచ్చు. దేశంలో 30 కోట్ల మంది యువత నిరాశ నిస్పృహల్లో ఉన్నారని వారి ఉపాధి కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు చెప్పడం లేదు. దేశవ్యాప్తంగా దారిద్ర రేఖకు దిగువనున్న కోట్లాదిమంది ప్రజలకు నేటికీ కనీస సౌకర్యాలు కల్పించడంలో బీజేపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. పేద ప్రజల కష్టార్జితం ద్వారా సంపాదించిన దేశ సంపదను మోడీ ప్రభుత్వం సంపన్నులకు, కార్పొరేట్లకు కట్టబెట్టింది. 11సంవత్సరాల పాలనలో మైనార్టీల సంక్షేమంపై శీతకన్ను, విద్య, వైద్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. వేతన జీవులకు సంఘటిత అసంఘటిత కార్మిక వర్గానికి తీవ్ర నిరాశ మిగిలింది. అవినీతిని నిరోధించామని చెబుతున్నప్పటికీ దేశంలో ప్రభుత్వ గణాంకాలే అవినీతి పెరిగిందని సూచిస్తున్నాయి. బిజెపి పాలన దేశాన్ని దివాలా తీయించిన యుగమని అభివర్ణించారు. ఈబడ్జెట్ దేశ ప్రజలను నిరాశ పర్చింది. బిజెపి పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంతో పాటు దేశం దివాలా తీస్తుంది.

# ఒలంపియాడ్ లలో భగవతి విద్యార్థుల ప్రతిభ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్, డిల్లీ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన సైన్స్ ఇంగ్లీష్, మ్యాథ్స్ ఒలంపియాడ్లలో స్థానిక భగవతి పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబర్చారు. పాఠశాల మొత్తంలో తరగతుల వారిగా ప్రకటించిన ర్యాంకులలో వివిధ తరగతులకు చెందిన 7 మంది విద్యార్థులు బంగారు పతకాలను సాధించారని పాఠశాలల చైర్మెన్ బి. రమణరావు తెలిపారు. అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్ 3వ తరగతి నుండి కార్తీక్ 6వ తరగతి నుండి హరిణి, జాతీయ సైన్స్ ఒలంపియాడ్ నుండి ఆరాధ్యరెడ్డి, రవిచంద్ర, అంతర్జాతీయ మ్యాథ్స్ ఒలంపియాడ్లో అయేషా, శ్రీనిష్ హరిణి, ఆశ్రిత్సాయి, రవిచంద్ర విద్యార్థులు రెండవ స్థాయికి ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలల చైర్మెన్ బి. రమణరావు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం రమణరావు మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్నటువంటి సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకు, పోటీతత్వాన్ని పెంపొందించడానికి ఇలాంటి ఒలంపియాడ్ పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. తమ విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా రాణిస్తున్నారని ఇందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు.

# రాబోయే వేసవిలో నాణ్యమైన విద్యుత్ సరఫరా

**- పర్యవేక్షక ఇంజినీర్ మేక రమేష్ బాబు**

**సూర్య కరీంనగర్ టౌన్**

రాబోయే వేసవిలో పెరిగే విద్యుత్ డిమాండ్ దృష్ట్యా నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడం కొరకు CMD/TGNPDCL. కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశాల మేరకు కరీంనగర్ సర్కిల్ పరిధిలో పర్యవేక్షక ఇంజినీర్ మేక రమేష్ బాబు, డివిజనల్ ఇంజినీర్ జంపాల రాజం, డివిజనల్ ఇంజనీర్ కె.కాళిదాస్ చేతుల మీదుగా కరీంనగర్ టౌన్2 సబ్ డివిజన్‌లోని కరీంనగర్ టౌన్ 9 సెక్షన్‌లో 33/11 KV ఉజ్వల పార్క్ సబ్‌స్టేషన్‌లో 5MVA PTR స్థానంలో కొత్త 8 MVA PTR ఛార్జ్ చేయబడింది. ఈ కార్యక్రమం లోఅసిస్టెంట్ డివిజనల్ ఇజనీర్ TRE V% కిరణ్ కుమార్, ADE. Protection ప్రశాంత, ADE Town-2 ఎం. లావణ్య ,ాాజు Town-9 ఎస్. త్రిమూర్తి , రమేష్ , AE Protection తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు.



# సగర సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

## - సగర సంఘం సేవలు అభినందనీయం

**సూర్య, వీణవంక:**

సగర సంఘం సేవలు అభినందనీయమని హన్మకొండ పట్టణానికి చెందిన ప్రముఖ నేత్ర వైద్య నిపుణుడు డాక్టర్ గుండేటి గణేష్ అన్నారు. సగర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట రాజు కోరిక మేరకు మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలోని సగర సంఘ కార్యాలయంలో సగర సంఘం నేతృత్వంలో హన్మకొండలోని గణేష్ ఐ కేర్ అండ్ ఆప్టికల్స్, సాయితేజ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు దేవునూరి శ్రీనివాస్ సగర, ప్రధాన కార్యదర్శి కట్ట రాజు సగర, కోశాధికారి కాటిపెల్లి కుమారస్వామి (బాబు), సగర సంఘం గ్రామ కమిటి ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ గణేష్ ఆధ్వర్యంలో గ్రామంలోని సగర



కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు 60 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. అలాగే కంటి రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పలువురికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించి వారికి ఉచితంగా హైదరాబాద్ లో ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కాగా వీరికి ఉచిత రవాణాతో పాటు భోజన సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. సగర సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటి గ్రామానికి నూతనంగా రాగా వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం రెడ్డిపల్లి, శ్రీరాములపేట గ్రామ శాఖల అధ్యక్షులు కట్ట శ్రీనివాస్ సగర, దేవునూరి రాజేందర్ సగర, రెడ్డిపల్లి గౌరవ అధ్యక్షుడు కట్ట మల్లేష్ సగర, రాష్ట్ర సగర సంఘం మహిళా విభాగం కార్యవర్గ సభ్యురాలు కుర్మిండ్ల జ్యోతి సగర, గ్రామ కమిటి సభ్యులు కట్ట అశోక్, కట్ట నవీన్, కట్ట శ్రీనివాస్, కట్ట కుమార్, కట్ట శ్రీధర్, కుర్మిండ్ల సదయ్య, కుర్మిండ్ల స్వామి, కుర్మిండ్ల జనార్ధన్, కుర్మిండ్ల నాగరాజు, లడ్డు, కుర్మిండ్ల శేఖర్ తో పాటు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యను త్వరగా పరిష్కరించాలి

## - ఏఐఎస్ఎఫ్

**సూర్య, హుజురాబాద్**

ప్రజలకు, ప్రభుత్వానికి వారధి లాంటి జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారావు వెంకటేష్ అన్నారు. శనివారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ మా ఇల్లు మాకు కావాలని జర్నలిస్టులు చేస్తున్న నిరసన పోరాటాలకు ఏఐఎస్ఎఫ్ పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. జర్నలిస్టులకు కేటాయించిన స్థలంలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నప్పటికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో అనుమతిని ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. గత ప్రభుత్వం 70




ఇండ్లకు పైగా నివేష స్థలాలు ఇవ్వగా జర్నలిస్టులు లక్షల రూపాయలు వెచ్చించి అప్పులు చేసి ఇల్లులు కట్టుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక స్థలాలు జర్నలిస్టులకు ఇస్తుందని, సమస్యలు పరిస్కరిస్తుందని ఆశతో ఎదురు చూస్తున్న వారికి ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం గమనార్హం అని అన్నారు. గతంలో ఇళ్ల స్థలాలు విషయంలో మనోవేదన చెంది ఇద్దరు జర్నలిస్టులు గుండెపోటుతో మరణించారని అన్నారు. నాలుగు రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపట్టినప్పటికి ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇళ్ల సమస్యను పరిష్కరించకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులను కలుపుకొని మరిన్ని పోరాటాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కేషబోయిన రాము, జిల్లా ఉపాధ్యక్షులు కనకం సాగర్, కోశాధికారి లద్దునూరి విష్ణు, జిల్లా నాయకులు కసిరెడ్డి సందీప్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

## ఘన సన్మానం

**-సూర్య, వీణవంక**



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో కొమ్మిడి రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైనా వీణవంక మండల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, ఉపాధ్యక్షులను, కార్యదర్శులను, మెంబర్స్ ను శనివారం ఘనంగా సన్మానించారు. వీణవంక మండలంలోని 26 గ్రామాల యూత్ ను కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీపతి రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి, కుమార్, సమ్మిరెడ్డి, సత్యనారాయణ, కొండల్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, సంపత్ రెడ్డి, కాంతల కొండల్ రెడ్డి, గట్టయ్య, రాజమల్లు, అజయ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ వేడుకలు

**సూర్య, వీణవంక:**



వీణవంక మండలం మామిడాలపల్లిలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో 13వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం స్వామి కళ్యాణ వేడుకలు వైభవంగా జరిగాయి. శనివారం ఉదయం సుప్రభాత సేవ, ఆరాధన, సేవాకాలం, తీర్థప్రసాదగోష్ఠి, ద్వారతోరణ, ధ్వజ కుంభారాధన, నిత్యహోమం, బలిహరణ, మధ్యాహ్నం వేలాది మంది భక్తులు వీక్షిస్తుండగా పేద పండితుల మంత్రోచ్చారణలతో శ్రీ భూనీలా సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం శకటోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ సత్యనారాయణ, పుల్లారెడ్డి, వేద పండితులు నమిలికొండ శ్రీధారాచార్యులు, అర్చకులు సంతోషాచార్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కిట్స్ లో ముగిసిన మెకానికల్ వర్క్ షాప్

**సూర్య, హుజురాబాద్ రూరల**




హుజురాబాద్ మండలం సింగాపూర్ లోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో గత ఆరు రోజులుగా జరుగుతున్న మెకానికల్ ఇంజనీరింగ్ వర్క్ షాప్ శనివారంతో ముగిసింది. వర్క్ షాప్ ల వల్ల విద్యార్థులకు తమ విభాగంలోని కొత్త కొత్త విషయాలపై అవగాహన కలుగుతాయని, విద్యార్థులకు ఇలాంటి వర్క్ షాపులు ఎంతో ప్రయోజనం కలిగిస్తాయని కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే. శంకర్ అన్నారు. ఈ వర్క్ షాపులో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. ఈశ్వరయ్య, హైదరాబాద్ డిఆర్డిఎల్ శాస్త్రవేత్త డాక్టర్ పి. మస్తానయ్య, రిజిస్టర్ డాక్టర్ వి. రాజేశ్వర రావు, ప్రొఫెసర్ డీన్ డాక్టర్ ఎంవి సతీష్ కుమార్, ప్రొఫెసర్ డాక్టర్ జి. మల్లయ్య, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. రాజేంద్రప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## గందె రాధిక - శ్రీనివాస్ దంపతులకు ఘన సన్మానం

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల పదవి విరమణ పొందిన హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులకు శనివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది. ఆర్యవైశ్య సంఘ భవనానికి తన వంతు కృషి చేశానని, తన ఎదుగుదలకు కారణమైన ఆర్యవైశ్యులకు అండగా ఉంటారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు సుద్దాల హరిశంకర్, కార్యదర్శి నూక శ్రీనివాస్, సురేష్, నాగరాజ్, శ్రావణ్ కుమార్, నార్ల అర్చన, ఈశ్వరయ్య, నార్ల రాజేందర్, క్యాస ఛక్రధర్, ప్రసాద్, క్యాస ఉపేందర్, పుల్లూరి శ్రీకాంత్, రఘువీర్, కుమారస్వామి, బల్లు పున్నం, తాటిపెల్లి రాజన్న, కేదారేశ్వర రాజన్న, హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 4న నూతన విద్యాపాలసి పై ప్రజాభిప్రాయ సేకరణ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రాష్ట్ర నూతన విద్యాపాలసి రూపకల్పన పై ప్రజాభిప్రాయ సేకరణను ఈ నెల 4న తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ చే నిర్వహించనున్నట్లు కలెక్టర్ కోయ కోయ శ్రీహర్ష తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర రాష్ట్ర విద్యా పాలసీ రూపకల్పన కోసం విద్యా కమిషన్ కు బాధ్యతలు అప్పగించిందని, ఇందులో భాగంగా తెలంగాణ విద్యా కమిషన్ జిల్లాలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. జిల్లాలో సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరం నందు ఫిబ్రవరి 4న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు తెలంగాణ విద్యా కమిషన్ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం జరుగుతుందని అన్నారు.ప్రజాభిప్రాయ కార్యక్రమంలో టీచర్లు, జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ ప్రొఫెసర్, ఇంజనీరింగ్ కళాశాల పిజి కళాశాలల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు , విద్యా నిపుణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ అభిప్రాయాలను విద్యా కమిషన్ కు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

### - చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం

**సూర్య గంగాధర**



పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో రాణించాలని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండల కేంద్రంలోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శనివారం సందర్శించారు.క్యాంటీన్లో అందజేస్తున్న సేవలను గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలతో కలిసి క్యాంటీన్లో భోజనం చేశారు. మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని మహిళలకు సూచించారు. స్వశక్తిపై ఎదగాలనుకునే మహిళలకు ప్రభుత్వం చేయూతనందిస్తోందని తెలిపారు.స్వశక్తి క్యాంటీన్ ను ప్రారంభించి ఆదర్శంగా నిలిచిన క్యాంటీన్ నిర్వాహకులను అభినందించారు.



## ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ చేనేత సహకార సంఘంలో శనివారం శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సాంప్రదాయబద్ధంగా మార్కండేయ స్వామికి పూజలు చేసి తమను చల్లగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు ఎలిగేటి ఉపేందర్, పూజారి కుసుమ నాగరాజు, ఉపాధ్యక్షులు వేముల యాదగిరి, మేనేజర్ నక్క వైకుంఠం, రాజగోపాల్, గుండేటి దేవయ్య, సబ్బని రాజేందర్, సంగెం సత్యనారాయణ, కూరపాటి రామచంద్రం, నేత కార్మికులు పాల్గొన్నారు.

## అంకెల గారడి బడ్జెట్

### - సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం

**సూర్య కరీంనగర్ టౌన్**




కేంద్ర ప్రభుత్వం 2025 2026 సంవత్సరానికి గాను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ అంకెల గారడిగా ఉందని సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం అన్నారు. ఆదాయపు పన్ను 12 లక్షల వరకు మినహాయింపు అనడం మధ్యతరగతి ప్రజలను, వేతన జీవులను మభ్యపెట్టడానికి అని, వాస్తవంగా 12 లక్షలు ఆదాయపు పన్ను 5% వసూలు చేస్తున్నారని, వ్యవసాయ రంగానికి విద్య వైద్యానికి మొండి చేయి చూపించారని అన్నారు గ్రామీణ పేదలకు, ఉపాధి కార్మికులకు, కష్టజీవులకు ఈ బడ్జెట్ లో ఒరిగిందేమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్ డీజిల్ ధరలపై జీఎస్టీ విధించకుండా అదనంగా ప్రజలను కేంద్ర ప్రభుత్వం దోచుకుంటుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాలు,పల్లెలు, వ్యవసాయం, విద్య, వైద్యం నికి అధిక నిధులు కేటాయించినప్పుడే దేశం అభివృద్ధి పథం వైపు దూసుకెళ్తుందని అన్నారు. సంపన్నులకు పారిశ్రామికవేత్తలకు,సంపన్నులకు ఉపయోగపడే విధంగా బడ్జెట్ ఉందని అన్నారు.

# కేంద్ర బడ్జెట్ గ్రామీణ ప్రాంత ప్రజలకు వరం

## - గన్నేరువరం మండల బిజెపి అధ్యక్షుడు తిప్పర్తి నికేష్

**సూర్య గన్నేరువరం**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ గ్రామీణ ప్రాంత ప్రజలకు వరం లాంటిదని గన్నేరువరం మండలం బిజెపి అధ్యక్షులు తిప్పర్తి నికేష్ అన్నారు ఈ మేరకు 2025 బడ్జెట్ లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ భారీగా నిధులను కేటాయించడం సంతోషకరమైన విషయం అన్నారు ముఖ్యంగా గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా వలసలను నిరోధించడానికి అవకాశాలను కల్పించడమే ఉద్దేశ్యంగా ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ లో భారీగా నిధులను కేటాయించడం సంతోషకర పరిణామం అని తిప్పర్తి నికేష్ అన్నారు వ్యవసాయం, ఎం ఎస్ ఎం ఈ , ఎగుమతులు, పెట్టుబడులతోపాటు, అనేక ప్రోత్సాహకాలు ఇవ్వడం జరిగిందన్నారు ఆరు రంగాల్లో సమూల మార్పుల కోసం కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవడం మంచి పరిణామన్నారు. ఉద్యోగస్తులు మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఆదాయ పన్ను 12 లక్షల వరకు పెంచడం హర్షించదగ్గ పరిణామం అన్నారు రైల్వే రోడ్లు విమానాశ్రయాల విస్తరణకు ప్రాధాన్యత స్టాట్రప్ కంపెనీలకు రాయితీలు, భీమా రంగంలో ఎఫ్డిఐ అనేక కొత్త పథకాల ద్వార దేశం అభివృద్ధి పథంలో పయనించనుందని తిప్పర్తి నికేష్ పేర్కొన్నారు ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన వర్గాలకు రుణ సదుపాయాలను కల్పించే విధంగా ఉండడం శుభకరమన్నారు . ఘనంగా బడ్జెట్లో పేదలు, యువత, రైతులు,



మహిళలకు పెద్దపీట వేశారన్నారు. ఆదాయపు పన్ను చెల్లింపుదారుల కు కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు పన్ను సున్నా , వృద్ధులకు వడ్డీపై టీసీఎస్ ఊరట, 36 ఔషధాలకు బేసిక్ కస్టమ్స్ డ్యూటీ తొలగింపు, రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డుల రుణ పరిమితి రూ.5 లక్షలకు పెంచడం7.7 కోట్ల కొత్త కిసాన్ క్రెడిట్ కార్డులు ఇవ్వడం పప్పు దినుసుల కొనుగోలు జాతీయ పత్తి కమిషన్ ఏర్పాటు పనిలో కూరగాయలకు నూతన పథకం మంగళ పరిశోధనకు ప్రాధాన్యత లాంటి అనేక అంశాలు రైతులకు మేలు చేకూర్చే విధంగా ఉన్నాయని తిప్పర్తి నికేష్ అన్నారు.

## ముస్లిం గ్రాడ్యుయేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, సీనియర్ సిటిజన్ ఫోరం, మేధావులు

### - డాక్టర్ ముస్తాక్ అలీకి మద్దతు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ ప్రెస్ భవన్లో జరిగిన సమావేశంలో ముస్లిం గ్రాడ్యుయేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, సీనియర్ సిటిజన్ ఫోరం, మేధావులు స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న డాక్టర్ ముస్తాక్ అలీకి మద్దతును ప్రకటించారు.ఈ సందర్భంగా డాక్టర్ ముస్తాక్ అలీ మాట్లాడుతూ, నా ప్రధాన లక్ష్యాలు విద్య, ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధి, ప్రైవేట్ పాఠశాలలు, విద్యా సంస్థల అభివృద్ధి, క్రీడా మౌలిక సదుపాయాల ప్రోత్సాహం, అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ స్టేడియం నిర్మాణం, స్టడీ సర్కిల్స్ ఏర్పాటు, మైనారిటీ సంక్షేమానికి కృషి చేయడం. యువత, గ్రాడ్యుయేట్లకు న్యాయం చేయడం నా ప్రధాన బాధ్యత" అని ప్రకటించారు.అలాగే, ప్రతి సంవత్సరం గ్రామీణ ప్రాంతాల్లోనూ ఉద్యోగ మేళాలను నిర్వహించి యువతకు ఉద్యోగ అవకాశాలను పెంపొందించే ందుకు కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులకు సాంకేతిక,ఆధునిక విద్యను అందించడానికి ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయనున్నట్లు స్పష్టం చేశారు. ముస్తాక్ అలీ అభ్యర్థిత్వానికి మద్దతుగా అసోసియేషన్ ప్రతినిధులు, మేధావులు, పెద్దల సమాఖ్య సభ్యులు "సామాజిక న్యాయం, విద్య, ఉపాధి అవకాశాల కోసం ముస్తాక్ అలీ అనువైన నేత" అని అభిప్రాయపడ్డారు.

## ఉపాధి హామీ కూలీలను విస్మరించిన కేంద్ర బడ్జెట్

### - బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఉపాధి హామీ కూలీలను పూర్తిగా విస్మరించ్చిందనితెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బి కె యం యు) రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ ఆరోపించారు .శనివారం రోజున పార్లమెంట్ లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఉపాధి హామీ పథకానికి కేవలం 86 వేల కోట్ల రూపాయలు మాత్రమే కీయించారని గత బడ్జెట్ కంటే 2 వేల కోట్లు తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి సంవత్సరం ఉపాధి హామీ కూలీల సంఖ్య పెరుగుతుంటే బడ్జెట్ కేటాయింపులు పేరుగాలి కానీ తగ్గడం ఏమిటని అన్నారు.దేశ వ్యాప్తంగా 18 కోట్ల పై చిలుకు కూలీలు ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగి ఉన్నారని వీరికి సంవత్సరంలో వంద రోజులు పని కల్పించాలంటే ఇప్పుడు కేటాయించిన నిధులు ఏ మూలకు సరిపోవని, కూలీలందరికి పని కల్పించాలంటే 3 లక్షల కోట్ల నిధులు కేటాయించాలని అన్నారు. కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగానే నిధుల కేటాయింపులో కోతలు పెడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పునరణలోచన చేసుకొని కూలీలకు చేతి నిండా పని కల్పించుట కోసం 3 లక్షల కోట్లు బడ్జెట్ కేటాయింపులు చేయాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు.

## ఘనంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు

**సూర్యసుల్తానాబాద్**



పద్మశాలీల ఆరాధ్య దైవం శ్రీ భక్త మార్కండేయ జయంతిని పురస్కరించు కుని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సుల్తానాబాద్ పట్టణంలోని పూసాల రోడ్ లో భక్త మార్కండేయ చిత్రప టానికి పద్మశాలీలు పూలమా లలు వేసి స్వీట్లు పంపిణీ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి ఐల రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు సాయిరి మ హేందర్ లు మాట్లాడుతూ మృకండు మహర్షి సంతానం అయిన మార్కండే యుడు బాల్యంలోనే శివారాధనతో యముడిని జయించి, ఆ పరమశివుడి ఆశీస్సులతో చిరంజీవత్వాన్ని పొందిన సద్గునుడు అన్నారు. పద్మశాలీల ఆరాధ్యుడైన మార్కండేయుడి స్ఫూర్తితో ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. అప్పుడే జీవితానికి పరమార్థం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు మెరుగు యాదగిరి, పద్మశాలీ సంఘం నాయకులు ఎల్లె పెద్ద వెంకటయ్య గుండ మురళి, సామల హరికృష్ణ, గాదాసు రవి, సామల రాజేంద్రప్రసాద్, కామని వెంకటరమణ, చందు, పెగడ పరశురాములు, వెంకటేష్, రమేష్ , భిక్షపతి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ కు ఘన సన్మానం

**సూర్య- కోరుట్ల**

పట్టణంలోని19వ వార్డ్ మాజీ కౌన్సిలర్ నజియా పర్వీన్ ఎం ఏ నయిం ని వార్డ్ ప్రజలు హైదర్ గూడ మంచినీళ్ల బావి వద్ద శనివారం ఘనంగా సన్మానించడం జరిగింది. గడిచినఈ 5సం మాకు మంచి చెడులకు చేదోడువాదోడుగా ఉంటూ మా కష్ట సుఖాలలో పాలుపంచుకొని వార్డును అభివృద్ధి చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పతకాలను మాకు చేరవేస్తూ మాకు అండగా ఉన్నారని ,ఇక ముందు కూడా మేము మీతో మీరు మాతో అలాగే ఉండాలని వార్డ్ ప్రజలు మాట్లాడడం జరిగింది. నయిం మాట్లాడుతూ వార్డ్ ప్రజల ఆశీర్వాదంతో మీరు ఇచ్చిన ప్రోద్బలంతో ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు .మీ ఆశీర్వాదం మీ ప్రోద్బలం నాకు మున్ముందు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం డి నయీముద్దీన్ .ఎం డి అజమాతుల్హా ,ఎం డి కరీం ఉద్దీన్ , ఎం డి రషీద్, ఎం డి రాజియుద్దీన్ వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక 2025 డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



సూర్య దినపత్రిక 2025 సంవత్సర డైరీ ని శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన ఒరవడిని సృష్టిస్తూ ముందుకెళ్తున్న సూర్య దినపత్రిక ది పత్రిక రంగంలో ప్రత్యేక స్థానమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం వార్తా కథనాలు రాస్తుందన్నారు. నిజాలను నిర్భయంగా రాస్తూ వాస్తవాలను వెలుగులోకి తెస్తోందని, సామాన్యులను ఆలోచింప చేసి ప్రజలను చైతన్య పరుస్తుందన్నారు ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం వార్తలను సేకరించడానికి ముందుంటున్న సూర్య దినపత్రిక రిపోర్టర్లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కేతిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, పెద్దపల్లి రూరల్ రిపోర్టర్ ఆకుల రమేష్, ఫోటోగ్రాఫర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఆకట్టుకున్న ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ప్రాజెక్టుల ఎగ్జిబిషన్

**సూర్య కరీంన్నగర్ ప్రతినిధి**



స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఈరోజు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ ను పారమిత విద్యాసంస్థల అధినేత డా. ఇ. ప్రసాదరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్య క్రమంలోబాగంగా 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న 400 మంది విద్యార్థులచే చిత్రీకరించిన 280ఆర్టులు, 125 క్రాఫ్టులు మెత్తం 405 కళాకృతులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ఇస్రో చంద్రయాన్-3 కల్చరల్ హెరిటేజ్, జంతు సంరక్షణ, ప్రకృతి పర్యావరణము క్రాఫ్టుల ప్రాజెక్టులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పారమిత పాఠశాలల చెర్మన్ మాట్లాడుతూ మాటలతో వ్యక్త పరచలేని భావాలను ఆర్ట్, క్రాఫ్ట్ ల ద్వారా సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రత్యేకంగా అభినందించారు. అదేవిదంగా, తల్లిదండ్రులకు చిత్ర లేఖనం పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమ్లో పారమిత విద్యా సంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు, వి.యు.యం. ప్రపాద్, టి, ఎస్. వి. రమణ, కె హన్మంత రావు, ప్రిన్సిపాల్, గోపిక్రిష్ణ, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ టికెట్ కేటాయించినందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు

**సూర్య కొత్తపల్లి ...**



కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ టికెట్ వి నరేందర్ రెడ్డికి కేటాయించినందుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కనకం వంశీ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ మెదక్ నిజామాబాద్ పట్టభద్రులు భారీ మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి బహుమతిగా ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

## యువకుడి మిస్సింగ్ కేసు నమోదు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటనరీ కాలనీ కి చెందిన మహమ్మద్ అజారుద్దీన్(31) కనబడటం లేదని కేసు నమోదు అయిం దని రామగిరి ఎస్సై పెట్టం చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. మహమ్మద్ అజారుద్దీన్ భార్య అతియా బేగం ఇచ్చిన ఫిర్యాదు మేరకు తేదీ 31/1/ 2025 రోజున మధ్యాహ్నం ఒంటిగంటకు ఇంట్లో నుంచి బయటకు వెళ్లిపోయి తిరిగి ఇంటికి రాలేదని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రామగిరి ఎస్సై పెట్టం చంద్రశేఖర్ తెలిపారు.

## కమిషనర్ ను కలిసిన మాజీ చైర్ పర్సన్

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల బదిలీ పై వచ్చిన హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య ను శనివారం మున్సిపల్ తాజా, మాజీ చైర్ పర్సన్ గందె రాధిక మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గందె రాధిక - శ్రీనివాస్ లు పట్టణ అభివృద్ధిలో సంక్షేమ పథకాలలో పారదర్శకంగా ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గందె శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ కుమారస్వామి, గుంటి రాజయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకోవాలి

**సూర్య, హుజురాబాద్ రూరల్:**




ప్రతి విద్యార్థి తన భవిష్యత్తు కోసం లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని టాస్క్ సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ డాక్టర్ కౌసల్య సింగ్ అన్నారు. శనివారం హుజురాబాద్ మండలంలోని సింగాపూర్ లో విఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో సాఫ్ట్ స్కిల్స్ పై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. వి.వి.ఎన్ హనుమ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శనిగరపు రజిత, ప్లేస్ మెంట్ ఆఫీసర్ తాళ్ళపెల్లి అజయ్ కుమార్, టాస్క్ కో - ఆర్డినేటర్ బి. మహేష్, సీనియర్ అసిస్టెంట్ పోతిరెడ్డి హరీష్, బి. భాస్కర్, కోమల, తిరుపతి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.